ప్రజాశక్తి

బుధవారం 5 జూన్ 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

కూటమి క్లీన్ స్వీప్ !

- కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో హవా
- రెండు పార్లమెంట్, 14 అసెంబ్లీల్లోనూ గెలుపు
- మంత్రి జోగికి పరాభవం • గన్నవరంలో ఓడిన వంశీ
- మాజీ మంత్రులు కొడాలి, పేర్ని, వెలంపల్లి ఓటమి



ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో క్లీన్ స్వీప్ చేసింది. కృష్ణాజిల్లా మచిలీపట్నం, ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ పార్లమెంట్‌లతోపాటు 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. కూటమి హవాలో వైసిపి మంత్రి జోగి రమేష్, మాజీ మంత్రులు కొడాలి, పేర్ని, వెలంపల్లి ఓటమిపాలయ్యారు.పలువురు కీలక నేతలు కూడా ఘోరపరాభవం పాలయ్యారు. కృష్ణాజిల్లాకు సంబంధించి మచిలీపట్నం పార్లమెంట్‌తోపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్లు లెక్కింపు మచిలీపట్నంలోని కృష్ణాయూనివర్శిటీలో, ఎన్‌టిఆర్ జిల్లాకు సంబంధించి ఇబ్రహీంపట్నంలోని నోవా, నిమ్రా కళాశాలల్లో మంగళవారం ఉదయం 8 గంటలకు (మిగతా 2లో)

మంత్రి పదవులు ఎవరికో?

కూటమిలో మంత్రి పదవులు ఎవరిని వరిస్తాయనే చర్చ మొదలైంది. బిసి సామాజిక వర్గం నుంచి కొల్లు రవీంద్రకు చోటు లభిస్తుందని ఆశిస్తున్నారు. కొల్లు... చంద్రబాబుకు విధేయునిగా ఉన్నారు. టిడిపి పొలిట్ బ్యూరోలో సభ్యులుగా కీలక బాధ్యతల్లో ఉన్నారు. పార్టీ కష్ట సమయంలోనూ చంద్రబాబును వెన్నంటి నిలిచారు. ఈ క్రమంలోనే కొల్లుపై వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి 50 రోజులకుపైగా జైల్లు పెట్టింది. బిసి నేతగా ఉన్నారు. పొత్తులో భాగంగా జనసేన అవనిగడ్డ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌కు సైతం మంత్రి పదవి వస్తుందని అశిస్తున్నారు. ఇద్దరూ సీనియర్లు కావడంతో ఇద్దరికి మంత్రి పదవులు వచ్చే అవకాశం ఉంది. ఎన్‌టిఆర్ జిల్లా నుంచి బిజెపి విజయవాడ పశ్చిమ, టిడిపి సెంట్రల్ అభ్యర్థులు సుజనా చౌదరి, బోండా ఉమామహేశ్వరరావు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.

విజయవాడ లోక్‌సభ



అభ్యర్థి : కేశినేని శివనాథ్
పార్టీ : టిడిపి
మెజార్టీ : 2,82,085
ప్రత్యర్థి : కేశినేని శ్రీనివాస్

మచిలీపట్నం లోక్‌సభ



అభ్యర్థి : వల్లభనేని బాలశౌరి
పార్టీ : జనసేన
మెజార్టీ : 2,23,179
ప్రత్యర్థి : సింహాద్రి చంద్రశేఖరరావు

జగ్గయ్యపేట



అభ్యర్థి : శ్రీరామ్ రాజగోపాల్
పార్టీ : టిడిపి
మెజార్టీ : 15,977
ప్రత్యర్థి : సామినేని ఉదయభాను

మైలవరం



అభ్యర్థి : వసంత వెంకట కృష్ణప్రసాద్
పార్టీ : టిడిపి
మెజార్టీ : 42,829
ప్రత్యర్థి : ఎస్.తిరుపతిరావు

తిరువూరు



అభ్యర్థి : కొలికపూడి శ్రీనివాస్
పార్టీ : టిడిపి
మెజార్టీ : 21,874
ప్రత్యర్థి : నల్లగట్ల స్వామిదాస్

పెనమలూరు



అభ్యర్థి : బోడే ప్రసాద్
పార్టీ : టిడిపి
మెజార్టీ : 59,915
ప్రత్యర్థి : జోగి రమేష్

గుడివాడ



అభ్యర్థి : వెనిగండ్ల రాము
పార్టీ : టిడిపి
మెజార్టీ : 52,000
ప్రత్యర్థి : కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు

పామర్రు



అభ్యర్థి : వర్ల కుమార్‌రాజా
పార్టీ : టిడిపి
మెజార్టీ : 29,690
ప్రత్యర్థి : కైలే అనిల్‌కుమార్

విజయవాడ పశ్చిమ



అభ్యర్థి : సుజనాచౌదరి
పార్టీ : బిజెపి
మెజార్టీ : 47,032
ప్రత్యర్థి : షేక్ ఆసిఫ్

విజయవాడ సెంట్రల్



అభ్యర్థి : బోండా ఉమామహేశ్వరరావు
పార్టీ : టిడిపి
మెజార్టీ : 68,886
ప్రత్యర్థి : వెల్లంపల్లి శ్రీనివాసరావు

విజయవాడ తూర్పు



అభ్యర్థి : గద్దె రామమోహనరావు
పార్టీ : టిడిపి
మెజార్టీ : 49,640
ప్రత్యర్థి : దేవినేని అవినాష్

నందిగామ



అభ్యర్థి : తంగిరాల సౌమ్య
పార్టీ : టిడిపి
మెజార్టీ : 27,395
ప్రత్యర్థి : మొండితోక జగన్మోహనరావు

మచిలీపట్నం



అభ్యర్థి : కొల్లు రవీంద్ర
పార్టీ : టిడిపి
మెజార్టీ : 50,242
ప్రత్యర్థి : పేర్ని కృష్ణమూర్తి

పెడన




అభ్యర్థి : కాగిత కృష్ణప్రసాద్
పార్టీ : టిడిపి
మెజార్టీ : 38,123
ప్రత్యర్థి : ఉప్పాల రమేష్

అవనిగడ్డ



అభ్యర్థి : మండలి బుద్ధప్రసాద్
పార్టీ : జనసేన
మెజార్టీ : 46,434
ప్రత్యర్థి : సింహాద్రి రమేష్‌బాబు

గన్నవరం



అభ్యర్థి : యార్లగడ్డ వెంకట్రావు
పార్టీ : టిడిపి
మెజార్టీ : 37,628
ప్రత్యర్థి : వల్లభనేని వంశీమోహన్

పలుచోట్ల ఉద్రిక్తత

హెల్త్ వర్సిటీ భవనం పైకెక్కి బోర్డు ధ్వంసం - పేర్ని ఇంటి వద్ద రాళ్లు రువ్విన టిడిపి, జనసేన శ్రేణులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, విజయవాడ అర్బన్

విజయవాడలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వద్ద మంగళవారం తీవ్ర ఉద్రికత్త చోటుచేసుకుంది. కొందరు టిడిపి కార్యకర్తలు వర్సిటీలోకి ప్రవేశించి భయానక వాతావరణం సృష్టించారు. ప్రధాన భవనంపైకెక్కి డాక్టర్ వైఎస్ఆర్ అని ఉన్న బోర్డును ధ్వంసం చేశారు. దాని స్థానంలో ఎన్‌టిఆర్ అని మార్పు చేశారు. వివరాల్లోకి వెళితే... రాష్ట్రంలో టిడిపి ఘన విజయం సాధించడంతో ఆ పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు రెచ్చిపోయారు. ఒక్కసారిగా వర్సిటీలోకి ప్రవేశించి దౌర్జన్యానికి దిగారు. వర్శిటీ గేటు బయట ఉన్న సెక్యూరిటీ గార్డు అడ్డు చెప్పినా వినకుండా జై ఎన్‌టిఆర్ అంటూ నినాదాలు చేసూకుంటూ లోపలికి ప్రవేశించారు. దీంతో ఉద్యోగులు, ఇతర సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. ప్రధాన భవనం పైకెక్కి వర్సిటీ నేమ్ బోర్డును ధ్వంసం చేశారు. బోర్డులో వైఎస్ఆర్ అని ఉన్న అక్షరాలను పగులగొట్టి వాటి స్థానంలో ఎన్‌టిఆర్ అనే అక్షరాలను ఏర్పాటు చేశారు. వర్సిటీ ఆవరణలోని డాక్టర్ వైఎస్.రాజశేఖరెడ్డి విగ్రహం శిలాఫలకాన్ని ధ్వంసం చేసి కాళ్లతో తొక్కారు. ఆ విగ్రహానికి టిడిపి (మిగతా 2లో)





రెండోసారి గెలిచిన బోండా

- మాజీ మంత్రి వెలంపల్లి ఓటమి
- బొండాకు 68,886 ఓట్ల ఆధిక్యత
- నియోజకవర్గ చరిత్రలో ఇదే అత్యధికం


వెలంపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. నియోజకవర్గం ఏర్పడిన 2009 ఎన్నికల దగ్గర నుంచి ఇప్పటి వరకు ఇదే భారీ మెజార్టీగా రికార్డు కెక్కింది. గతసారి 25 ఓట్ల తేడాతో వైసిపి అభ్యర్థి మల్లాది విష్ణుపై ఓటమిపాలైన బొండా ఉమామహేశ్వరరావు ప్రస్తుతం మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్‌పై భారీ మెజార్టీతో విజయం సాధించారు. టిడిపి అభ్యర్థికి 1,30,034 ఓట్లు రాగా, సమీప వైసిపి అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావుకు 61,148 ఓట్లు వచ్చాయి. 68,886 ఓట్ల ఆధిక్యతతో బొండా గెలుపొందారు. ఈ నియోజకవర్గం నుంచి పోటీచేసిన సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావుకు 4,887 ఓట్లు వచ్చాయి. బొండా ఉమా మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు బొండా తన ప్రత్యర్థిపై ఆధిక్యతను ప్రదర్శిస్తూ వచ్చారు. నోవా ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఓట్ల లెక్కింపు జరిగింది. లెక్కింపులో బొండా... తన ప్రత్యర్థి వెలంపల్లిపై ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యతను ప్రదర్శిస్తూ వచ్చారు. పోస్టల్ బ్యాలెట్లో సైతం బొండాకు మెజార్టీ ఓట్లు వచ్చాయి. 2,77,724 మొత్తం ఓట్లకుగాను 2,05,501 ఓట్లు పోలయ్యాయి. 73.99 శాతం ఓట్లు నమోదయ్యాయి. పోలైన ఓట్లను 14 టేబుళ్ల ద్వారా 20 రౌండ్లలో లెక్కించారు. కౌంటింగ్ ప్రారంభమైన 8 గంటలకు తొలుత ఇవిఎంల్లో ఉన్న ఓట్లను రౌండ్ల వారీగా లెక్కించగా, వాటి లెక్కింపు మధ్యాహ్నానికి పూర్తయింది. ఆ తరువాత పోస్టల్ బ్యాలెట్లను లెక్కించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు పర్యవేక్షణలో నియోజకవర్గ ఎన్నికల అధికారి (ఆర్ఒ), నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లెక్కింపు చేపట్టారు.

నియోజకవర్గం అభివృద్ధికి కృషి: బొండా ఉమా

గెలుపొందిన అనంతరం బొండా ఉమా మీడియాతో మాట్లాడుతూ తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుకు, యువనేత నారాలోకేష్‌కు, రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చన్నాయుడికు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పని చేస్తానన్నారు. వైసిపి అరాచకాలు, అభివృద్ధి నిరోధక చర్యల వలన ఆపార్టీని రాష్ట్ర ప్రజలు భూస్థాపితం చేశారని విమర్శించారు. ఎన్నడూ లేని రీతిలో ఎన్‌డిఎ కూటమి రాష్ట్రంలో భారీ మెజార్టీతో గెలుపొందిందన్నారు.

మొదటిపేజీ తరువాయి

కూటమి క్లీన్‌స్వీప్ !

మొదలైంది. తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలైనప్పటి నుంచి కూటమి అభ్యర్థుల హవా కౌంటింగ్ ముగిసే వరకు కొనసాగింది. తొలుత ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేశారని రాజకీయ విశ్లేషణకులు అంచనాలు వచ్చాయి. ఈవిఎంలు లెక్కింపు మొదలైన తర్వాత అదే జోరు కొనసాగింది. ఫలితాలతో కూటమి కార్యకర్తల్లో జోష్ నెలకొంది. సంబరాల్లో మునిగిపోయారు. వైసిపి శ్రేణులు నీరుగారిపోయాయి. కూటమి అభ్యర్థులకు వచ్చిన మెజార్టీలు చూసి గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీలు లెక్కింపు పూర్తవ్వక ముందే కౌంటింగ్ సెంటర్ నుంచి వెలుపలకు వెళ్లిపోయారు. ఆ తర్వాత కైలే అనిల్, జోగి రమేష్ ఇలా ఒకరొక్కరుగా అందరూ వెళ్లిపోయారు. కృష్ణాజిల్లాలో మచిలీపట్నం ఎంపి అభ్యర్థి 2,23,179 ఓట్ల ఆధిక్యతతో వైసిపి అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్‌పై విజయం సాధించారు. టిడిపి పెనమలూరు అభ్యర్ది బోడే ప్రసాద్ అత్యధికంగా 59,915 ఓట్ల మెజార్టీ సాధించారు. గుడివాడలో వెనిగండ్ల రాము 52,000, మచిలీపట్నంలో కొల్లు రవీంద్ర 50,242, పెడన కాగిత కృష్ణప్రసాద్ 38,123, గన్నవరంలో యార్లగడ్డ వెంకట్రావు 37,628, పామర్రులో వర్ల కుమార్ రాజా 29,690, అవనిగడ్డలో జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ 46,434 మెజార్టీ సాధించారు. ఎన్‌టిఆర్ జిల్లాకు సంబంధించి టిడిపి అభ్యర్థి 2,82,085 ఓట్ల ఆధిత్యతతో వైసిపి అభ్యర్థి కేశినేని నానిపై గెలుపొందారు. విజయవాడ సెంట్రల్‌లో బొండా 68,886, తూర్పులో గద్దె 49,640, పశ్చిమ బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి 47,032, మైలవరం టిడిపి అభ్యర్థి వసంత 42,829, నందిగామ టిడిపి అభ్యర్థి తంగిరాస సౌమ్య 27,395, జగ్గయ్యపేట టిడిపి అభ్యర్థి శ్రీరాం తాతయ్య 15,977, తిరువూరు టిడిపి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్ 21,874 ఓట్ల ఆధిత్యతతో గెలుపొందారు.

వైసిపికి ఘోరపరాభవం

కూటమి హవాలో మంత్రి జోగి రమేష్, మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు, ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, కైలే అనీల్‌కుమార్, సింహాద్రి రమేష్‌బాబు, పేర్ని కృష్ణమూర్తి(కిట్టు) ఘోర ఓటమి చవి చూశారు. నాలుగు సార్లు వరుస విజయాలను అందుకున్న నాని సైతం 50 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఈ క్రమంలోనే వైసిపి నేతలు నాని, వంశీలు మాజీ మంత్రి, బందరు ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని) ఇంటి వద్దకు వెళ్లారు. ఫలితాలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు.

హెల్త్ వర్సిటీ వద్ద ఉద్రిక్తత

జెండా కట్టే ప్రయత్నం చేశారు. అలాగే వర్సిటీ బయట ప్రధాన ద్వారం వద్ద ఉన్న బోర్డునూ పగులగొట్టారు. పోలీసులు అక్కడికి చేరుకునేలోపు వెళ్లిపోయారు.

పేర్ని ఇంటి వద్ద ఉద్రిక్తత

కూటమి ఆధిక్యతలో ఉండటంతో టిడిపి, జనసేన శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. మోటర్ బైక్‌లపై ర్యాలీలు నిర్వహించారు. రామానాయుడు పేట సెంటర్ వద్దకు ర్యాలీ చేరుకున్న సమయంలో ర్యాలీలోని కొందరు రెచ్చిపోయారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని వెంకట్రాయ్య(నాని) ఇంటి వద్ద రోడ్డుపై ఆగిఉన్న కార్లపైకి రాళ్ళు రువ్వారు. గాజు సీసాలు విసిరారు. పేర్ని కార్ల స్టాండ్ వద్ద ఉన్న కుర్చీలను విరగ్గొట్టారు. ఈ క్రమంలోనే ముందస్తు భద్రతలో భాగంగా అక్కడున్న పోలీసులు అల్లర్లకు పాల్పడుతున్న వారిని లాఠీలతో చెదరకొట్టారు. విషయం తెలిసి బందరు డిఎస్‌పితోపాటు ఇద్దరు సిఐలు ఈ ప్రాంతానికి చేరుకున్నారు. పేర్ని ఇంటి వద్ద బారికేడ్లను ఏర్పాటు చేసి పటిష్ట బద్రత ఏర్పాటు చేశారు.



కౌంటింగ్ సందర్భంగా షాపులు మూసివేత

ప్రజాశక్తి-తెనాలి: సార్వత్రిక ఎన్నికల లెక్కింపు సందర్భంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పోలీసులు గస్తీ ముమ్మరం చేశారు. 144 సెక్షన్ అమలు చేశారు. పట్టణంలో షాపులు మూత పడ్డాయి. నిత్యం రద్దీగా ఉంటే ప్రధాన మార్గాలు జనసంచారం లేక వెలవెలబోయాయి. ఇదిలా ఉంటే ఎన్నికల ఫలితాల్లో కూటమి జోరు కనిపించటం, తెనాలిలో జనసేన తరపున పోటీ చేసిన కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ విజయంతో సందడి నెలకొంది. జనసేన పార్టీ కార్యాలయం వద్ద కూటమి నాయకులు సందడి చేశారు. బాణసంచా కాల్చారు. మనోహర్ రాకకోసం నాయకులు కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు. గుంటూరు లెక్కింపు కార్యాలయం నుంచి డిక్లరేషన్ తీసుకుని రూరల్ గ్రామం ఖాజీపేట, కొలకలూరు మీదుగా మనోహర్ తెనాలి రానున్న నేపథ్యంలో భారీ ర్యాలీకి అభిమానులు సన్నాహాలు చేశారు.

అంచనాలను మించి మాధవి జయం

గుంటూరు పశ్చిమలో 51,160 ఓట్ల రికార్డు మెజారిటీ నమోదు


కూటమి శ్రేణుల సంబరాలు


ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టిడిపి కంచుకోట అని మరోసారి నిరూపించుకుంది. నియోజకవర్గ చరిత్రలో ఏ అభ్యర్ధి సాధించలేని మెజారిటీని ఈసారి గల్లా మాధవి నమోదు చేశారు. మొత్తం 1,88,519 ఓట్లు పోలవ్వగా మాధవికి 1,16,067 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి విడదల రజనికి 64,917 ఓట్లు వచ్చాయి. దీంతో మాధవి 51,160 ఓట్ల మెజారిటీ సాధించారు. గతంలో ఇంతటి మెజారిటీని ఏ అభ్యర్థీ సాధించలేదు. 1983లో టిడిపి అభ్యర్థి నిశ్శంకరరావు వెంకటరత్నం కాంగ్రెస్ అభ్యర్థి గాదె వీరాంజనేయశర్మపై సాధించిన 29,763 ఓట్ల మెజారిటీనే రికార్డుగా ఉంది. ఇప్పుడు మాధవి ఆ రికార్డును అధిగమించారు.

చిలకలూరిపేట నుండి ఇక్కడికి వచ్చి పోటీ చేసిన వైసిపి అభ్యర్థి విడదల రజిని, తొలిసారిగా పోటీ చేసిన గల్లా మధవి మధ్య గట్టి పోటీ ఉంటుందని అందరూ భావించారు. కానీ అందరి అంచనాలను తారుమారు చేస్తూ రాష్ట్ర వ్యాప్త కూటమి సునామీలో గుంటూరు పశ్చిమలోనూ రికార్డు మెజారిటీతో టిడిపి గెలుపును కైవసం చేసుకుంది. గత రెండు దఫాలుగా గుంటూరు పశ్చిమలో టిడిపి, తూర్పు నియోజకవర్గంలో వైసిపి గెలుస్తోంది. ఈసారి రెండు నియోజకవర్గాల్లోనూ ఓటర్లు టిడిపికి పట్టం కట్టారు. మాధవి గెలుపుతో టిడిపి, జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నాయి. వేలాది మంది అభిమానులు ప్రధాన రోడ్లలో వాహన ర్యాలీలు నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి రాచకొండ జాన్‌బాబుకు 3,719 ఓట్లు వచ్చాయి. నియోజకవర్గంలో మొత్తం 28 మంది అభ్యర్థులు పోటీలో పడ్డారు. ఇండిపెండెంట్ పల్లెబోయిన స్వాతి అధికంగా 815 ఓట్లు సాధించారు. నోటాకు 1,055 ఓట్లు పోలయ్యాయి.

మొత్తం ఓట్లు	2,78,320
పోలైన ఓట్లు	1,87,420
గల్లా మాధవి (టిడిపి)	1,16,067
విడదల రజని (వైసిపి)	64,917
ఆర్.జాన్‌బాబు (కాంగ్రెస్)	3,719
నోటా	1,055

గన్నవరంలో యార్లగడ్డ విజయం


ఎన్నికల పత్రం చూపిస్తున్న యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు భారీ మెజార్టీతో విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి వంశీపై 37,248 ఓట్ల మెజార్టీ సాధించారు. యార్లగడ్డకు లక్షా 34 వేల 196 ఓట్లు రాగా, ప్రత్యర్థి వంశీకి 96, 948 ఓట్లు, సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేవ్వరరావుకు 1199 ఓట్లు వచ్చాయి. నోటాకు 1702 ఓట్లు వచ్చాయి. నియోజకవర్గంలో మొత్తం 12 మంది అభ్యర్థులు పోటీ చేయగా ముగ్గురు ప్రధాన పార్టీ అభ్యర్థులు పోగా మిగిలిన 9 మందికి ఒక్కొక్కరికి 100 నుంచి 760 ఓట్ల వరకు వచ్చాయి. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఇది గన్నవరం ప్రజలు కోరుకున్న విజయం అన్నారు. రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో కూటమి అభ్యర్థులు విజయం సాధించారని చెప్పారు. 36 వేల మెజార్టీతో నన్ను గెలిపించిన గన్నవరం నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. నాట్ 175 అన్న జగన్ కు కనీసం 10 సీట్లు కూడా రాని పరిస్థితి నెలకొందన్నారు. ఒక్క ఛాన్స్ అన్న జగన్ కు ఆ ఒక్క ఛాన్స్ అయిపోయిందని ఎద్దేవా చేశారు. ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. అలాగే నా విజయానికి కషి చేసిన జన సేన,బిజెపి , నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు.

జంక్షన్లో స్వీట్స్ పంపిణీ

గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు విజయం సాధించడంతో ఆయనకి అభినందనలు తెలుపుతూ హనుమాన్ జంక్షన్ జర్నలిస్టులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ఆయన గెలవడంతో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తూ అందరికీ స్వీట్లు పంచిపెట్టి, బాణాసంచా కాల్చిఆనందం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారని ఆశిస్తున్నట్టు తెలిపారు.

పెనమలూరులో బోడే ఘన విజయం



ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు శాసన సభ్యుడిగా బోడె ప్రసాద్ తన సమీప వైయస్సార్సీపి పార్టీ అభ్యర్థి జోగి రమేష్ పై 59,915 మెజారిటీతో విజయం సాధించారు. బోడె ప్రసాద్కి 1,44,912 ఓట్లు రాగా, జోగి రమేష్ కి 84,997 ఓట్లు వచ్చాయి. అలాగే ఇండియా కుటుంబ అభ్యర్థి వెలిసెల సుబ్రహ్మణ్యానికి 2596 ఓట్లు వచ్చాయి. ముందు నుంచి ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన పెనములూరు నియోజకవర్గం ఎట్టకేలకు కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. పెనమలూరు నియోజకవర్గంలో మిగిలిన 8 మంది అభ్యర్థులకు 1000 లోపు ఓట్లు రాగా నోటాకి 1400 ఓట్లు రావడం విశేషం.

ఉయ్యూరులో టిడిపి నాయకుల ర్యాలీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : పెనమలూరులో బోడెప్రసాద్ భారీ ఆదిఖ్యతతో ఘనవిజయం, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగించడం పట్ల ఉయ్యూ రులో మంగళవారం టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపు కున్నాయి. టీడీపీ కార్యాలయం నుంచి మ ంటాడ వరకు భారీ ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి స్వీట్లు పం చుకున్నారు. పార్టీల జెండాలు చేతబూని ప్రధాన సెంటర్ కేరింతలు కొడుతూ ఉత్సాహంగా గడిపారు.

బోడె ప్రసాదుకు ఘనస్వాగతం

కూటమి పెనమలూరు అభ్యర్థిగా ఘనవిజయం సాధించి డిక్లరేషన్ఫామ్ అందుకుని మచిలీపట్నం నుంచి వస్తున్న బోడెప్రసాద్కు మంగళవారం ఉయ్యూరులో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ఆపూర్వ స్వాగతం పలికారు. కూటమి శ్రేణులు ఎదురేగి మ ంటాడ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంనుచి బాణ సంచకాల్చి, హారతులతో స్వాగ తం పలికారు. బస్ స్టాండ్ సెంటర్ నుంచి ప్రధాన సెంటర్వరకు కాలినడకన అభిమానులకు అభివాదం చేస్తూ మహిళల హారతులందుకుంటూ సాగారు. పార్టీ కార్యాల యంలో కేక్ కట్చేసి బోడెప్రసాద్కు స్వీట్లు తినిపించారు.

బుద్ధప్రసాద్కు పలువురు అభినందనలు


బుద్ధ ప్రసాద్కు అభినందనలు తెలుపుతున్న మహిళలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుండి టిడిపి బిజెపి బలపరిచిన జనసేన కూటమి అభ్యర్థి మండలి పెద్ద ప్రసాద్ చరిత్ర ఆత్మక విజయం సాధించారు. నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు ఎవరు సాధించని విజయాన్ని బుద్ధ ప్రసాద్ సొంతం చేసుకున్నారు. మొత్తం అవనిగడ్డ నియోజకవర్గంలో ఒక లక్ష 81 వేల 554 ఓట్లు పోలుకాగా అందులో మండలి బుద్ధ ప్రసాద్కు 1,13,460, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబుకు 67026, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందే శ్రీరామ్ మూర్తికి 1068 ఓట్లు వచ్చాయి. దీనితో బుద్ధ ప్రసాద్కు 46,434 ఓట్ల మెజార్టీ వచ్చింది. గతంలో 2019 ఎన్నికల్లో సింహాద్రి రమేష్ బాబుకు 20,725 కోట్లు మెజార్టీ రాగా దానికి డబల్ ఓట్ల మెజార్టీ బుద్ధ ప్రసాద్కు వచ్చింది. నియోజకవర్గంలో ఇప్పటికీ బుద్ధ ప్రసాద్ నాలుగు సార్లు విజయం సాధించారు. గతంలో ఏ ఒక్క అభ్యర్థి కూడా నాలుగు సార్లు నియోజకవర్గంలో విజయం సాధించిన దాఖలాలు లేవు. దానితో జనసేన టిడిపి బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బుద్ధ ప్రసాద్ విజయంతో పెద్ద సంఖ్యలో బుద్ధ ప్రసాద్ స్వగహానికి చేరుకొని ఆయనకు సీట్లు తినిపించి పూల గుచ్చాలు సాలువలు పూలదండలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజలకు బుద్ధప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన పవన్ కళ్యాణ్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కొడాలి నాని అభిమాని ఆత్మహత్య


కొడాలి నానితో అనిల్ (ఫైల్)

ప్రజాశక్తి - గుడివాడ రూరల్ : గుడివాడ వైసిపి అభ్యర్థి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ఓటమిని జీర్ణించుకోలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. నాని అభిమాని అయిన కృష్ణాజిల్లా గుడివాడ మండలం సైదేపూడిలో పిట్ట అనిల్ (28) మంగళవారం ఇంట్లో ఫ్యాన్కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మచిలీపట్నం కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రానికి వెళ్లిన ఆయన... కొడాలి భారీ ఓటమి చవిచూస్తున్నట్లు తెలుసుకుని తిరిగి ఇంటికి వచ్చాడు. అనంతరం తీవ్ర మనోవేదనతో ఫ్యాన్కు ఉరివేసుకున్నాడు. మతుడికి ఆరేళ్ల క్రితం రాణి అనే మహిళతో వివాహమైంది. వారికి ఇద్దరు కుమారులు శ్రీ సిద్ధార్థ, జోన్స్ బాబు ఉన్నారు. గ్రామంలో ఇటీవల వరకూ వాలంటరీగా విధులు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.

కొనసాగుతున్న వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శాఖా గ్రంథాలయం వద్ద మంగళవారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు కాగితంతో కళాకతులు అనే అంశంలో భాగంగా కాగితంతో హంస బొమ్మల తయారు చేయుట, తీగతో బటర్ఫ్లై బొమ్మలు తయారు చేయుట నేర్పించినట్లు గ్రంథాల అధికారిని టి వాణి తెలిపారు. అలాగే విద్యార్థులకు పఠన సామర్థ్యం, పెంపొందించే కథలు చదివించి, నీతి కథలను చెప్పించారు.

ఘనంగా ఆరుద్ర 26వ వర్ధంతి



ఆరుద్ర చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గుడివాడ : ప్రముఖ కవి కథకులు సాహిత్యం పరిశోధన ఆరుద్ర 26వ వర్ధంతి సభ వీరభనేని మురళీధర్ రావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగింది. ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్సిపి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సాహితీవేత్త గుడివాడ పట్టణ కమిటీ అధ్యక్షులు మాల్యాద్రి, కార్యదర్శి సురేంద్ర, రూపా, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సమీరు, విశ్రాంత లైబ్రేరి యన్ అవిరినేని వెంకటేశ్వరరావు, అరుణ, ప్రజానాట్య మండలి నాయకులు పి వీరమ్మ, ప్రభుదాసు రాష్ట్రంలో ప్రజానాట్యమండలిలో పనిచేసిన శాంతారాం , సాహితీవేత్తలు, కవులు పాల్గొన్నారు.

నా వాహనంపై దాడి అమానుషం : రమేష్ బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎన్నికల కౌంటింగ్లో పాల్గొని తిరిగి వస్తున్న తమ ఏజెంట్లపై జనసేన కార్యకర్తలు గరికపాటి శివ నేతత్వంలో మచిలీపట్నంలోని కాలే ఖాన్ పేట వద్ద వాహనం ఆపి దాడి చేయడం అమానుషమని అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు విమర్శించారు. మంగళవారం సాయంత్రం ఆయన కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ నియోజక వర్గంలో 65 వేల పైగా ఓట్లు వేసినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. అయితే కౌంటింగ్ ముగిసిందో లేదో అప్పుడే దాడులు మొదలుపెట్టడం పట్ల తీవ్రంగా ఖండించారు. ఎన్నికల కౌంటింగ్ కు వెళ్లిన తాను మధ్యాహ్నం తిరిగి వచ్చేసానని, తమ ఏజెంట్లు చివరి వరకు ఉండి తిరిగి వస్తుండగా కాలే ఖాన్ పేట వద్ద గరికపాటి శివ మరో 20 మందితో కలిసి తమ వాహనాన్ని ఆపి ఇందులో వాహన యజమాని ఏడంటూ ప్రశ్నిస్తూ వాహనంపై రాళ్లతో దాడి చేయడమే కాక అడ్డువచ్చిన కానిస్టేబుల్ సైతం ఆయన చేతిలో కర్రలాకుని కొట్టడం జరిగిందని తెలిపారు. గత ఐదేళ్లలో తాము ఇటువంటి చర్యలకు ఎక్కడ పాల్గొనలేదని, ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. ఈ సంఘటనపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. వైఎస్ఆర్సిపి కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ కడవకొల్లు నరసింహారావు వైసిపి నాయకులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న రమేష్ బాబు

ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సాధారణ ఎన్నికలకు సంబంధించి కృష్ణా విశ్వవిద్యాలయం ఓట్ల లెక్కింపు కేంద్రంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించింది. మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు చేపట్టుటకు జనరల్ అబ్జర్వర్ జాన్ కింగ్స్ లే , పార్లమెంటు అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో మంగళవారం ఉదయం తొలుత పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్, అనంతరం ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ తెరిచారు. గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్, ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ లు గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ అబ్జర్వర్ చిదానంద ఎన్. ఎస్., అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో తెరిచారు. గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్, ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ లు గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ పి పద్మావతి, గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గ అబ్జర్వర్ బన్సీలాల్ రానా, గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో తెరిచారు. మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్, ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ లు మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ ఎం వాణి, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ అబ్జర్వర్ జాన్ కింగ్స్లే, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో తెరిచారు. అదేవిధంగా పెడన, అవనిగడ్డ, పామర్రు, పెనమలూరు అసెంబ్లీ నియోజక వర్గాల ఈవీఎం స్ట్రాంగ్ రూములు, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూములు ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, ఆయా నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు అబ్జర్వర్లు, ఆయా నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు వారి ప్రతినిధుల సమక్షంలో తెరిచారు. మచిలీపట్నం పార్లమెంటు, 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు, ఉదయం 8:30 గంటలకు ఈవీఎం ఓట్ల లెక్కింపు చేపట్టి పూర్తి చేశారు. గెలుపొందిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
బుధవారం 5 జూన్ 2024

ఇది చారిత్రాత్మక విజయం

- ఈ గెలుపు నారా భువనేశ్వరికి అంకితం
- గన్నవరం ఎంఎల్ఏగా గెలుపొందిన యార్లగడ్డ వెంకట్రావు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజక వర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గన్నవరం ఎంఎల్ఏగా ఎన్నికైన టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు చెప్పారు. రికార్డు స్థాయిలో విజయం సాధించిన నేపథ్యంలో ఆయన యార్లగడ్డతో మాట్లాడారు.

ప్రశ్న : ఎన్నికల్లో గెలుపు పై ఏమనుకుంటున్నారు?

గన్నవరం నియోజకవర్గ చరిత్రలో 37 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు చెబుతున్నా. ఇది నియోజకవర్గంలో చరిత్రగా నిలిచిపోతుంది. ప్రజలందరూ రాజకీయాలు ఆలోచించకుండా నాకు ఓట్లు వేశారు. వారు ఆశించిన విధంగానే రాజకీయాల్లో తన నడక సాగుతుంది. వైసీపీ పాలనతో విసిగి వేసారి పోయిన నియోజకవర్గ ప్రజలు సరైన తీర్పు చెప్పారు. ఎంతో సంతోషంగా ఉంది. చంద్రబాబుకు ఇచ్చిన మాట ప్రకారం ఈ సీటు గెలిచి నారా భువనేశ్వరి కి అంకితమిస్తున్నా.

ప్ర : నియోజకవర్గానికి మీరిచ్చే హామీలు ఏమిటి?

నియోజకవర్గంలో కొన్ని ప్రధాన రహదారులు ధ్వంసం అయ్యాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి తోడు సాగునీటి, తాగునీటి ఇబ్బందులు పెరిగిపోయాయి. పేదలకు ఇళ్ల స్థలాలు పూర్తిగా అందలేదు. దళారుల ప్రవేశం వల్ల అన్యాక్రాంతం జరిగాయి. రాజకీయ అవినీతితో పాటు అధికారుల అవినీతి పెరుగుతోంది. ఈ సమస్యల పరిష్కారానికి పనిచేయాల్సిన అవసరం ఇక్కడ కనిపిస్తుంది. సాగు తాగునీటి సమస్యలపరిష్కారమే మా లక్ష్యం. ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ద్వారా కృషి చేస్తాం.

ప్ర : ప్రధాన సమస్యలు ఏమి గుర్తించారు? మీరేం చేస్తారు?

ఏలూరు కాలవ పూడిక తీయించడం. గుర్రపుడెక్కే తొలగించడం. మైనర్ కాలువల ఆధునికీకరణ. చెరువులు పూడిక తీయించడం నీటితో నింపడం. ప్రభుత్వ భూములను పేదలకు దక్కేలా చూడటం. సాగర్ కాలువలకు నీరు వచ్చేలా చేయడం. పట్టాలు ఇచ్చి భూములు చూపించని పేదలకు భూమి అప్పగించే కార్యక్రమం. కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి. వీరపనేనిగూడెం, మల్లవల్లి పారిశ్రామిక కారిడారుల్లో సమస్యల పరిష్కారానికి కషి చేయడం.. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కషి చేయడం జరుగుతుంది. ఉంగుటూరు బుడమేరుపై వంతెన నిర్మించాలి. విజయవాడ రూరల్ మండలంలో ఏలూరు కాలువ కట్ట వాసులకు పట్టాలు ఇప్పించాలి.

ప్ర: వైసీపీ పాలనపై ప్రజల తీర్పు ఎలా ఉంది?

వైసిపి పాలనతో విసిగిపోయిన జనం ఓటుతో సంచలన తీర్పు ఇచ్చారు. జగన్ కి ప్రతిపక్ష హొదా లేకుండా చేయడం విశేషం. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నవరత్నాల పేరుతో పావలా ఇచ్చి,రూపాయి పావలా భారాలు వేసిన పరిస్థితి. నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిపోయాయి. ఇసుక బంగారం అయింది. కార్మికుల పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు. పథకాల పేరుతో అందరికీ అన్యాయం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగుల బాధ వర్ణాతీతంగా ఉంది. ముఖ్యంగా అభివద్ధి కుంటుబడింది. అందువల్లే ప్రభుత్వానికి వ్యతిరేక గాలి వీచింది. ప్రజలు ఆలోచించి ఓటుతో చావు దెబ్బ కొట్టారు.


అధికారుల నుంచి ధృవీకరణ పత్రం అందుకుంటున్న యార్లగడ్డ వెంకట్రావు

ప్ర : మీకు మిత్రుల సహకారం ఏ విధంగా ఉంది.?

జనసేన, బిజెపి, పార్టీల సహకారంతో టిడిపి పోటీలో నిలిచా. వారి బలం? బలహీనత తెలుసు?. ఆ పార్టీల సహకారం బాగానే ఉంది. జనసేన కొంతబలంగా ఉంది. బిజెపి పార్టీ మళ్లీ పుంజుకోడానికి ఎన్నికలు వేదిక అవుతాయి. అయితే మిత్ర పార్టీలోని శక్తిని కూడా కట్టుకుని ఎన్నికల పోరాటం చేశాం. అందరూ సమన్వయంతో ముందుకు సాగాం.

నందిగామలో సౌమ్య విజయం

ప్రజాశక్తి- నందిగామ, కంచికచర్ల : నందిగామ నియోజక వర్గంలో టిడిపి, జనసేన, బిజెపి బలపరచిన ఎన్ డి ఎ కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఎమ్మెల్యేగా తంగిరాల సౌమ్య 27 వేల 76 ఓట్ల మెజార్టీతో తన సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి మొండితోక జగన్మోహన్ రావుపై విజయం సాధించారు. నందిగామ నియోజకవర్గం చరిత్రలో గతంలో ఏ ఎంఎల్ఎకు రాని మెజారిటీ తంగిరాల సౌమ్య కైవసం చేసుకున్నారు. తంగిరాల సౌమ్య తండ్రి మాజీ ఎంఎల్ఎ తంగిరాల ప్రభాకరరావు చని పోయినప్పుడు 2014లో జరిగిన నందిగామ ఉప ఎన్నికలో తంగిరాల సౌమ్య తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి బోడపాటి బాబురావుపై సుమారు 74 వేల మెజారిటీతో విజయం సాధించి నందిగామ రికార్డు సృష్టించారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో తంగిరాల సౌమ్య, మాజీ ఎంఎల్ఎ మ్నొండితోక జగన్ మోహన్ రావుపై 11 వేల ఓట్ల తేడాతో సౌమ్య ఓటమి చెందినప్పటికీ ఏ మాత్రం వెనుకంజ వేయకుండా నందిగామ నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడు


తంగిరాల సౌమ్య

అందుబాటులో వుంటూ అనేక ప్రజా ఉద్యమాలు చేసి తంగిరాల సౌమ్య ముందంజలో వున్నారు. అయితే ఈ ఎన్నికల్లో తంగిరాల సౌమ్య గెలుపు కు అనేక కారణాలు ఉన్నాయి. నందిగామ నియోజక వర్గంలో తాగునీటి సమస్యలు, రైతాంగం సాగునీటి సమస్యలు, వేదాద్రీ ఎత్తి పోతల పదకం మర మ్మత్తు లు చేయాలని, నిర్వీర్యమైన పలు ఎత్తిపోతల పథకాల మరమ్మతు లు చేయాలని, నందిగామ నియోజకవర్గం లో వైసీపీ అవినీతి అక్రమాలపై, ఇసుక, గ్రావెల్ అక్రమ తవ్వకాలపై సౌమ్య పెద్ద ఎత్తున పోరాటాలు చేసి అదికార పార్టీ అనినీతి అక్రమాలను ఎండ కట్టారు.

నందిగామ నియోజకవర్గ చరిత్రలో మెజార్టీలో రికార్డు బద్దలు కొట్టిన తంగిరాల సౌమ్య

టిడిపి ఆవిర్భావం తర్వాత ఎటువంటి సానుభూతిపవనాలు లేకుండా పార్టీ పరంగా టిడిపి అభ్యర్థిని తంగిరాల సౌమ్య ఈ ఎన్నికల్లో 27,076 ఓట్ల మెజార్టీతో గెలుపొంది రికార్డ్ సాధించారు. 1983లో పదివేల మెజార్టీ రాగా 1985లో 1800 మెజార్టీ వచ్చింది. 1994లో కాంగ్రెస్ అభ్యర్థి బియస్ జికె సాయి పై టిడిపి అభ్యర్థి దేవినేని వెంకటరమణకు పదివేల ఓట్ల మెజార్టీ వచ్చింది ఆ తర్వాత రమణ మృతి సానుభూతితో కాంగ్రెస్ అభ్యర్థి వసంత కృష్ణప్లసాద్‌పై టిడిపి అభ్యర్థి దేవినేని ఉమాకు 23 వేల మెజార్టీ వచ్చింది. 2004లో దేవినేని ఉమా కాంగ్రెస్ అభ్యర్థి వసంత నాగేశ్వరరావుపై 4565 మెజార్టీ వచ్చింది. ఆ తర్వాత 2009లో నందిగామ ఎస్సికి రిజర్వ్ అయింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వేల్పుల పరమేశ్వర రావు పై టిడిపి అభ్యర్థి తంగిరాల ప్రభాకర్ రావు కూడా అదే రీతిలో 5 వేల పైచిలుక ఓట్లతో గెలిచారు. 2014లో రాష్ట్ర విభజన అనంతరం జరిగిన ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి మొండితోకజగన్మోహన్ రావుపై టిడిపి అభ్యర్థి తంగిరాల ప్రభాకర్ రావు. 12 వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు. అయితే.ఆయన. ప్రమాణ స్వీకారం చేయకుండానే అనారోగ్యం తో. మృతి చెందారు. తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో సానుభూతి పవనాలతో టిడిపి నుండి పోటీచేసిన తంగిరాల. సౌమ్య 75 వేల ఓట్ల. అత్యధిక మెజార్టీ వచ్చింది. ఆ ఎన్నికల్లో వైసిపి పోటీలో లేదు. కాంగ్రెస్ పార్టీ నుండి బోడపాటి బాబూరావు పోటీ చేశారు. తర్వాత 2019 లో తంగిరాల సౌమ్య పై వైసిపి నుండి మొండితోక జగన్మోహన్ రావు 12 వేల ఓట్ల పై చిలుక మెజారిటీతో గెలిచారు. ప్రస్తుతం ఎటువంటి సానుభూతి పవనాలు లేకుండా ప్రభుత్వ వ్యతిరేకత వలన. సిట్టింగ్ ఎమ్మెల్యే వైసిపి అభ్యర్థిపై టిడిపి అభ్యర్థి తంగిరాల సౌమ్య భారీ మెజారిటీతో విజయం సాధించారు.

గుడివాడలో చారిత్రత్మక తీర్పు

- భారీ మెజారిటీతో వెనిగండ్ల రాము గెలుపు

ప్రజాశక్తి - గుడివాడ : సార్వత్రిక ఎన్నికల్లో గుడివాడ నియోజకవర్గ ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. గుడివాడ చరిత్రలో ఏ శాసనసభ్యుడికి రాని భారీ మెజారిటీ వెనిగండ్ల రాము కైవసం చేసుకున్నాడు. గుడివాడ నియోజక వర్గంలో 1,71,604 మంది ఓట్లు వేయగా తెదేపా అభ్యర్థి వెనిగండ్ల రాముకు 1,07,975 ఓట్లు పోలయ్యాయి. సమీప ప్రత్యర్థి కొడాలి నానికి 55 వేల 975 ఓట్లు పోలయ్యాయి. దీంతో 52,000 ఓట్ల భారీ మెజారిటీతో తెదేపా అభ్యర్థి వెనిగండ్ల రాము విజయం కైవసం చేసుకున్నారు. ఇదిలా ఉండగా తమకు ఏ అభ్యర్థి నచ్చలేదని నోటాకి 999 మంది ఓట్లు వేశారు. దేశంలో పెద్ద పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వడ్డాది గోవిందరావు(రాజేష్) కేవలం ఒక వెయ్య 33 ఓట్లు మాత్రమే పరిమితం అయ్యాడు. బిఎస్పి పార్టీ తరపున పోటీ చేసిన గుడివాడ బోసు బాబుకు 495 ఓట్లు పోలయ్యాయి. సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ పెట్టిన జై భారత్ పార్టీ తరపున పోటీ చేసిన అట్లూరి హేమంత్ కుమార్ కి 389 ఓట్లు పోలయ్యాయి.



తిరువూరులో పసుపు జెండా రెపరెపలు

- టిడిపి అభ్యర్థి శ్రీనివాసరావుకు 21,874 వేల మెజార్టీ

ప్రజాశక్తి - తిరువూరు : 20 సంవత్సరాల తర్వాత తిరువూరులో పసుపు జెండా ఎగిరింది. ఇది కూడా అమరా వతి రాజధాని ఉద్యమం కన్వీనర్ గా ఉన్న శ్రీనివాసరావుకు సాధ్యపడింది. వైసీపీ అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్‌పై 21,874 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొంది అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. 1994, 1999 ఎన్నికలలో గెలుపొందిన అప్పటి టిడిపి అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్(ప్రస్తుతం వైసిపి) ఆ తర్వాత 2004, 2009, 2014 వరుస ఎన్నికల్లో ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చిన ప్పటి తిరువూరులో ఓటమి చెందటంతో స్వామిదాస్ కాకుండా 2019 ఎన్నికల్లో చంద్రబాబు కొత్తవారికి కోసం ప్రయత్నం చేస్తుండగా కొవ్వూరు నుండి గెలుపొంది మంత్రిగా ఉన్న కొత్తపల్లి జవహర్‌ను (తిరువూరు వాస్త వ్యుడు కావడంతో) తిరువూరు నుండి పోటీ చేయించి నప్పటికీ వైసీపీ అభ్యర్థి రక్షణనిధి చేతిలో ఓడిపోయారు. తిరువూరు నియోజక వర్గంలో టిడిపికి బలమైన కార్యకర్తలు నాయకులు ఉన్నప్పటికీ స్వయంకతా పరాధం వల్లే వరుసగా నాలుగుసార్లు ఓడిపోతున్నామని పార్టీ అధి ష్టానం కూడా భావించింది. దీంతో 2024 ఎన్నికల్లో ఎలాగైనా తిరువూరులో పసుపు జెండా రెపరె పలాడాలని ఇన్ ఛార్జ్ గా శావల దేవదత్తును నియ మించి అయనచేత పార్టీ కార్యకలాపాలను కొనసాగించారు. కొంతమంది నాయకులు, కార్యకర్తలు దేవద త్తు అయితే ఇక్కడ ఐదోసారి కూడా ఓడిపోతామని, అతన్ని మార్చాలని ప్రయత్నం చేసినప్పటికీ చంద్రబాబు ఒప్పుకోలేదు. అయితే ఎన్నికల నోటిఫికేషన్ సమీపి స్తున్న కొద్ది జరిగిన పరిణామాలలో అనూహ్యంగా కొలికపూడి శ్రీనివాసరావును ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఓసి సామాజకవ ర్గంలోని కొంతమంది


చంద్రబాబునాయుడుతో శ్రీనివాసరావు

నాయకులను, కార్యకర్తలను కలు పుకొని జనసేనా క్యాడర్‌తో కలిసి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని విస్తతంగా చేపట్టి తనకుంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. సామాజిక వర్గాల వరీగా ఓటర్లను ప్రత్యేకంగా కలుసుకొని వారికి ఒక నమ్మకమై న హామీ ఇచ్చి తనకు ఓట్లు వేయించుకునే దాంట్లో సఫ లీకతులయ్యారు.

నాల్గవ సారి కూడా సామ్మిదాస్ ఓటమి


టిడిపిలో ఉంటే ఒక సామాజిక వర్గం వరుసగా మూడు సార్లు ఓడించుకుంటూ వస్తుందని భావించిన నల్లగట్ల స్వామిదాస్ తెలుగుదేశం నుండి వైసీపీలో చేరి టికెట్ దక్కించుకుని మరోసారి ఓటమి పాలయ్యారు.1994, 1999 సంవత్సరాలలో టీడీపీ అభ్యర్థి గా అసెంబ్లీ ఎన్ని కలలో పోటీ చేసి తిరువూరు నుండి గెలుపొందిన స్వామిదాస్ తదుపరి వరుసగా పరాజయాన్ని చవి చూస్తున్నారు. 2004, 2009, 2014 ఎన్నికలలో కొత్త అభ్యర్థులు (పద్మజ్యోతి, రక్షణనిధి) చేతిలో ఓటమి పాలైన స్వామిదాస్ 2019 ఎన్నికలలో టీడీపీ టికెట్ దక్కిం చుకోలేకపోయారు. 2014లో టీడీపీ అధికారం లోకి వచ్చినా స్వామిదాస్ ఓడిపోయారు. ఇప్పుడు మళ్లీ పోటీ చేసినా పార్టీ మారి పరాజయం పొందారు. అది కూడా కొత్త అభ్యర్థి చేతిలోనే ఆయన ఓటమి పాలవ టం గమనార్హం. వరుసగా మూడుసార్లు ఓటమి పాలైన స్వామిదాస్ కు ఈసారి సానుభూతి ఓట్లు పెరిగాయని, వైసిపి ఓటింగ్ కూడా బలంగా ఉన్నందున స్వల్ప మెజార్టీతోనైనా గెలుస్తారని ఎక్కువమంది భావించారు. అనేక సర్వేల్లో కూడా ఉమ్మడి కష్ణా జిల్లాలో వైసిపి గెలిచే మొదటి నియోజవర్గాల్లో తిరువూరు ఉంటుందని కూడా చెప్పాయి. కానీ పాలవటంతో వైసీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు.

క్ర.సం.	నియోజకవర్గం పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	చెల్లని ఓట్లు	నోటా ఓట్లు	గెలిచిన అభ్యర్థి	పార్టీ	వచ్చిన ఓట్లు	మెజార్టీ	ప్రత్యర్థి	పార్టీ	వచ్చిన ఓట్లు	తృతీయస్థానం	పార్టీ	వచ్చిన ఓట్లు
1.	విజయవాడ ఎంపి	17,04,077	13,69,985			కేశినేని శివనాథ్	టిడిపి	7,94,154	2,82,085	కేశినేని నాని	వైసిపి	5,12,069	భార్గవ్	కాంగ్రెస్	24,106
1.	విజయవాడ తూర్పు	2,70,624	1,96,176	---	--	రామ్మోహనరావు	టిడిపి	1,18,841	49,640	డి.అవినాష్	వైసిపి	69,201	డి.కూనపురెడ్డి	జైహింద్‌పార్టీ	2,765
2.	విజయవాడ పశ్చిమ	2,55,963	1,71,899	-----	--	వై.సుజనా చౌదరి	బిజెపి	1,05,669	47,032	ఆసీఫ్	వైసిపి	58,637	జి.కోటేశ్వరరావు	సిపిఐ	3723
3.	విజయవాడ సెంట్రల్	2,77,724	2,05,501	-----	---	బొండా ఉమా	టిడిపి	1,30,034	68,886	వి.శ్రీనివాస్	వైసిపి	61,148	సిహెచ్.బాబూరావు	సిపిఎం	4,887
4.	మైలవరం	2,81,732	2,43,023	-----	---	వి.కృష్ణప్రసాద్	టిడిపి	1,37,338	42,829	తిరుపతిరావు	వైసిపి	94, 509	కిరణ్	కాంగ్రెస్	4,652
5.	నందిగామ (ఎస్సీ)	2,05,480	1,82,121	--	--	తంగిరాల సౌమ్య	టిడిపి	1,02,201	27,395	జగన్మోహనరావు	వైసిపి	74,8-6	బి. ఉదయ్‌కిరణ్	బిఎస్‌పి	2,148
6.	జగ్గయ్యపేట	2,05,364	1,86,886	-----	--	శ్రీరాంతాతయ్య	టిడిపి	98,479	15,977	ఉదయభాను	వైసిపి	82,502	అప్పారావు	కాంగ్రెస్	2,527
7.	తిరువూరు (ఎస్సీ)	2,07,190	1,84,379	--	-----	కె.శ్రీనివాసరావు	టిడిపి	1,00719	21,874	స్వామిదాసు	వైసిపి	78, 845	తాంతియాకుమారి	కాంగ్రెస్	1,329
2.	మచిలీపట్నం ఎంపి	15,39, 460	13,14,742	-----	---	పి.బాలశౌరి	జనసేన	7,24,439	2,23,179	చంద్రశేఖరరావు	వైసిపి	5,01,260	గొల్లు కృష్ణ	కాంగ్రెస్	31,825
1.	బందరు	1,96,680	1,65,046	-----	--	కొల్లు రవీంద్ర	టిడిపి	1,05,044	50,242	పేర్ని కృష్ణమూర్తి	వైసిపి	54,802	మతీన్	కాంగ్రెస్	1,443
2.	పెడన	1,67,564	1,50,063	-----	--	కాగిత కృష్ణప్రసాద్	టిడిపి	91,394	38,123	ఉప్పాల రాము	వైసిపి	53,271	నాగరాజు	కాంగ్రెస్	1,354
3.	అవనిగడ్డ	2,12,331	1,85,439	-----	--	ఎం.బుద్ధప్రసాద్	జనసేన	1,13,460	46,434	రమేష్‌బాబు	వైసిపి	67,026	శ్రీరామ్మూర్తి	కాంగ్రెస్	1,068
4.	గుడివాడ	2,04,271	1,71,763	-----	--	వెనిగండ్ల రాము	టిడిపి	1,07,975	52,000	కొడాలి నాని	వైసిపి	55,975	గోవిందరావు	కాంగ్రెస్	1,320
5.	పామర్రు (ఎస్సీ)	1,84,632	1,64,886	-----	--	వర్ల కుమార్ రాజా	టిడిపి	94,189	29,690	అనిల్‌కుమార్	వైసిపి	64,499	డి.వై.దాసు	కాంగ్రెస్	2,233
6.	పెనమలూరు	2,94,928	2,37,000	-----	--	బోడే ప్రసాద్	టిడిపి	1,44,912	59,915	జోగి రమేష్	వైసిపి	84,997	సుబ్రహ్మణ్యం	కాంగ్రెస్	2,596
7.	గన్నవరం	2,79,054	2,39,545	-----	--	వై.వెంకట్రావు	టిడిపి	1,35, 552	37,628	వి.వంశీ	వైసిపి	97,924	కె.వెంకటేశ్వరరావు	సిపిఎం	1219

మైలవరంలో వసంత ఘన విజయం

- 42,829 ఓట్ల మెజార్టీ

ప్రజాశక్తి మైలవరం : మైలవరం అసెంబ్లీ నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ, కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన వసంత వెంకట కష్ణ ప్రసాద్ ఘనవిజం సాధిం చారు. ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మంగళవారం మైలవరం నియోజకవర్గానికి సంబం ధించి ఇబ్రహీం పట్నంలోని నిమ్ర కళాశాలలో జరిగింది. గత నెల 13వ తేదీన ఎన్నికలు జరగగా మైలవరం నియోజక వర్గంలో 2,81,732 మంది ఓటర్లు ఉండగా 2,40,487 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు నియోజకవర్గ వ్యాప్తంగా.85.36 శాతం నమోదయింది.20 రోజుల అనంతరం ఈనెల 4వ తేదీన ఇబ్రహీంపట్నంలో మైలవరం నియోజకవర్గానికి సంబంధించి 22 రౌండ్లు గాను 14 టేబుల్ ఏర్పాటు చేసి ఎన్నికల కౌంటింగ్ ను ప్రారంభించారూ. ఉదయం 8 గంటల నుండి ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైంది. ప్రతి రౌండ్ లోను వసంత కష్ణ ప్రసాద్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వచ్చారు. 19 రౌండ్లో అత్యధికంగా 4692 ఓట్ల మెజార్టీ వసంతకు వచ్చింది. తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి వసంత వెంకట కష్ణ ప్రసాద్కు మొత్తం 1,37,338 ఓట్లు రాగా, వైఎస్ఆర్సిపి అభ్యర్థి సన్నాల తిరుపతిరావుకు 94,509 ఓట్లు వచ్చాయి. దీంతో 42,829 ఓట్ల మెజార్టీతో వసంత గెలుపొందినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన బొర్రా కిరణ్ కు 4560 ఓట్లు, నోటాకు 948 ఓట్లు వచ్చాయి. మొదటినుంచి మైలవరం నియోజకవర్గంలో నువ్వా నేనా అన్నట్లు సాగిన చివరకు విజయం వసంత నే వరించింది. వసంత కష్ణ ప్రసాద్ 2019లో జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ తరుపున పోటీ చేసి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావుపై గెలుపొందారు. 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ నుండి టిడిపిలోకి చేరి అనూహ్యంగా టిడిపి నుండి పోటీ చేసి గెలుపొందారు. తెదేపా సైతం మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావును కాదని మైలవరం అసెంబ్లీ టికెట్ను వసంతకు కేటాయించారు. వైసిపి వైఎస్ఆర్సిపి తరఫున మైలవరం జడ్పిటిసి గా పోటీ చేసి గెలుపొందిన సామాన్యుడైన బీసీ అభ్యర్థి సర్నాలతిరుపతిరావుకు టికెట్ కేటాయించింది. ప్రచారంలో సరణాల వసంతకు గట్టి పోటీ ఇచ్చినా చివరకు విజయం వసంతకే లభించింది. దీంతో వసంత కష్ణ ప్రసాద్ మైలవరం నుండి రెండోసారి గెలుపొందిన అభ్యర్థిగా నిలిచారు.


వసంత కృష్ణప్రసాద్

పశ్చిమలో సుజనాచౌదరి విజయం

ప్రజాశక్తి, భవానీపురం : విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి గెలుపొందింది. ఈ ఎన్నికలలో పశ్చిమ నియోజకవర్గం నుండి మొట్టమొదటి సారిగి ఎన్‌డిఏ కూటమి తరఫున బిజెపి అభ్యర్థిగా పోటీచేసిన సుజనా చౌదరి విజయం సాధించారు. మాజీ కేంద్ర మంత్రి అయిన ఆయన ఇక్కడ నుండి ఎంఎల్ఏగా గెలుపొందారు. ఆయన ప్రత్యర్థిగా అధికార పార్టీకి చెందిన మైనార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్ షేక్ ఆసీఫ్‌ను వైసిపి అధిష్టానం రంగంలోకి దింపింది. మరోపక్క ఇండియా వేదిక తరపున కాంగ్రెస్, సిపిఎం బలపర్చిన సిపిఐ అభ్యర్థిగా జి. కోటేశ్వరరావు పోటీలో నిలిచారు. త్రిముఖ పోటీ జరిగింది.

ఎవరికి ఎన్ని ఓట్లు

బిజెపి తరపున పోటీచేసి గెలిసిన సుజనా చౌదరికి 1,04,346 ఓట్లు పోలవగా, వైఎస్ఆర్ సిపి అభ్యర్థి షేక్ ఆసీఫ్‌కు 57,686, సిపిఐ అభ్యర్థి జి. కోటేశ్వరరావుకు 3,634 ఓట్లు, నోటాకు 1198 ఓట్లు పోలయ్యాయి. అయితే ఈ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి 47,032 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

పశ్చిమంలో మైనార్టీలు అధికంగా ఉన్నా గెలుపు బిజేపిదే

పశ్చిమ నియోజకవర్గంలో ఎక్కువ శాతం ముస్లీం మైనార్టీ ఓట్లు అధికంగా ఉన్న విషయం విధితమే. అయినప్పటికీ గెలుపు బిజేపి సొంతం చేసుకుంది. మైనార్టీకి చెందిన షేక్ ఆసీఫ్‌ను నిలపటంతో వైసిపి అభ్యర్థి గెలుస్తాడని ఆ పార్టీ భావించింది. అయితే పశ్చిమ బిజెపి అభ్యర్థిని ప్రకటించటంలో ఎన్‌డిఏ కూటమి కొంత ఆలస్యం జరిగింది. అయినా విజయం సాధించారు.



జగ్గయ్యపేటలో రాజగోపాల్ గెలుపు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా శ్రీరామ్ రాజగోపాల్ గెలుపొందారు.జగ్గయ్యపేట నియోజక వర్గంలో సుమారు 2.5 లక్షల ఓట్లు ఉండగా వీటిలో 1.88 ఓట్లు పోలయ్యాయి. ఓటింగ్ శాతం 88.89 శాతంగా నమోదు అయ్యింది. జగ్గయ్యపేట నియోజకవర్గం రాష్ట్రంలోని పోలైన ఓట్లలో పోలైన ఓట్లలో మూడోదిగా నమోదయి రికార్డ్ సష్టించింది. ఈ ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ 98,479 ఓట్లు రాగా, తన సమీప వైఎస్ఆర్సిపి అభ్యర్థి సామినేని ఉదయభాను 82,502 ఓట్లు వచ్చాయి. దీంతో శ్రీరామ్ రాజగోపాల్ 15,977 ఓట్లతో గెలుపొందారు. ఈ ఎన్నికలలో జగ్గయ్యపేట నియో జకవర్గంలో మొత్తం 13 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వారిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కర్నాటి అప్పారావు 2527 ఓట్లు, బహుజన సమాజ్వాది పార్టీ అభ్యర్థి కొదమల ప్రభుదాస్ 702 ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థులు వేల్పుల విజయ్ 149 ఓట్లు, జొన్నకూటి అహరోను 332 ఓట్లు, జామ ఆనందరావు 17 ఓట్లు, బెరోతుల ప్రకాష్ రావు 32 ఓట్లు, ఐలపోగు వెంకటేశ్వర్లు 77 ఓట్లు, కందుల నరసింహారావు 28 ఓట్లు, గుడిసె రాంబాబు 211 ఓట్లు, మేడిపల్లి ఫ్రాన్సిస్ 45 ఓట్లు, చేకూరి గోపీనాథ్ 22 ఓట్లు, నోటాకు 773 ఓట్లు లభించాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు చేత ఎన్నికల గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని రాజగోపాల్ అందుకున్నారు.


ధృవీకరణ పత్రం అందుకుంటున్న రాజగోపాల్

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను : కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలక్టరేట్,(కష్ణా) : మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర భారీ మెజార్టీతో విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి పేర్ని కిట్టుపై 50,242 ఓట్ల మెజార్టీ సాధించారు. కొల్లు రవీంద్రకు 1,05,044 ఓట్లు రాగా పేర్ని కిట్టుకి 54,802 (పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి) ఓట్లు వచ్చాయి. మొత్తం 1,64,839 ఓట్లు పోలవ్వగా ఇతరులకు 3966, నోటాకు 1027 ఓట్లు వచ్చాయి. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ 50వేల మెజార్టీతో నన్ను గెలిపించిన మచిలీపట్నం ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. వై నాట్ 175 అన్న జగన్‌కు కనీసం 10 సీట్లు కూడా రాని పరిస్థితి నెలకొందన్నారు. తన గెలుపు కోసం అహర్నిశలు కార్యకర్తలు కష్టపడ్డారని, వారందరికీ పేరు పేరున కతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. చంద్రబాబు నాయకత్వంలో మచిలీపట్నంను అన్ని విధాలా అభివద్ధి చేస్తానని స్పష్టం చేశారు.


విజయకేతనం చూపుతున్న కొల్లు రవీంద్ర

టిడిపి సంబరాలు



రెడ్డిగూడెంలో టిడిపి సంబరాలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో టిడిపి తన అంచనాలకు అనుగుణంగా మెజారిటీ సాధించింది. సార్వత్రిక ఎన్నికల అనంతరం టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ 2 వేల ఓట్ల మెజార్టీ వస్తుందని తెలిపారు. దానికి అనుగుణంగా దాదాపు రెడ్డిగూడెం మండలంలో 1890 మెజారిటీ రావడం రాష్ట్రంలో కూటమి ఊహించిన దానికంటే మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవడంతో రెడ్డిగూడెం టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.

కంచికచర్లలో

కంచికచర్ల : సాయంత్రం 5 గంటల తర్వాత కౌంటింగ్ పూర్తయి 27076 ఓట్ల ఆధిక్యంతో నందిగామ అభ్యర్థి తంగిరాల సౌమ్య విజయం సాధించినట్లు ప్రకటన వెలువడటంతో కంచికచర్లలో అంబరాలు సంబరాన్నంటాయి. స్థానిక టిడిపి కార్యాలయం, వసంత కాలని, పరిటాల, గొట్టుముక్కల, గని ఆత్కూరు, పెండ్యాల, తదితర గ్రామాల్లో టిడిపి కార్యకర్తలు పెద్దఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు.పలుచోట్ల కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.



కంచికచర్లలో టిడిపి సంబరాలు

వీరులపాడులో...

వీరులపాడు : మండలంలో పలు గ్రామాల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంతో నందిగామ నియోజవర్గం తెలుగుదేశం అభ్యర్థి తంగిరాల సౌమ్య విజయాన్ని హర్షిస్తూ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు.



షాపులు మూసివేత

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో ఓట్లు కౌంటింగ్ సందర్భంగా షాపులు మూసి వేశారు. నందిగామ నియోజకవర్గంలో కర్ఫ్యూ వాతావారణం కనిపిస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఇబ్రహీంపట్నం నోవా కాలేజీలో కౌంటింగ్ జరుగుతున్న నేపథ్యంలో నందిగామ నియోజకవర్గంలో శాంతి భద్రతలు దృష్ట్యా ముందస్తు చర్యలు భాగంగా నియోజకవర్గంలో 144 సెక్షన్ విధించారు. దీనిలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని వ్యాపార వాణిజ్య సంస్థలు మూసివేశారు. ప్రధానంగా నందిగామ, కంచికచర్ల, వీరులు పాడు, చందర్లపాడు మండలాల హెడ్ క్వార్టర్స్ లలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లలో పోలీసు పికెట్లు ఏర్పాటు చేశారు. మండలాల్లో రూట్‌ల వారీగా వాహనాల్లో గస్తీలను ఏర్పాటు చేశారు. ప్రధాన పార్టీల కార్యాలయాల వద్ద పోలీసులు రక్షణ చర్యలు తీసుకున్నారు.


ఫలితాలపై నిఘావేదిక విశ్లేషణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: సంక్షేమం కన్నా అభివృద్ధి ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర సమన్వయ కర్త, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలి పారు. మంగళవారం తన కార్యాలయంలో విలేక రులతో మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేశారు. ఓటర్లు కుల మత ప్రలోభాలకు లొంగకుండా విజ్ఞతతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో యువత విద్యావంతులు చురుకైన పాత్ర పోషించారని, ముఖ్యంగా మహిళలు గంటల తరబడి క్యూ లైన్‌లో నిల్చోని తమ ఓటు హక్కును వినియోగించుకొని స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఓటర్లకు నిఘా వేదిక తరపున కృతజ్ఞతలు తెలిపారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి, రాజధాని కరువైన రాష్ట్రంలో ఓటర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మౌళిక సదుపాయాలు, అభివద్ధి కార్యక్రమాలు, ఉపాధి కల్పనను సమర్థవంతంగా అమలు చేసే బాధ్యత కూటమినేతలపై ఉందన్నారు. ప్రజల, ప్రభుత్వేతర సంస్థల భాగస్వామ్యంతో పాలన జరగాలన్నారు.



దేవినేని రమణ వర్ధంతి

ప్రజాశక్తి - కంచికచర్ల : మాజీ మంత్రి, టిడిపి నేత దేవినేని వెంకట రమణ, వర్ధంతి టిడిపి ఆధ్వర్యంలో కంచి కచర్లలో మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. కంచికచర్ల సమీపంలో గల దేవినేని రమణ, ప్రణీత ఘాట్ రమణ సోదరుడు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పూల మాలలు వేసి నివాలులర్పించారు. ఇబ్రహీంపట్న మండలం జూపూడి సమీపంలో జరగే ఎన్నికల కౌంటింగ్‌కు బయలుదేరే ముందు నందిగామ టిడిపి అభ్యర్థి తంగిరాల సౌమ్య, కౌంటింగ్ ఏజెంట్లతో కలిసి రమణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న దేవినేని ఉమా, తదితరులు

తిరువూరు ఎంఎల్‌ఎగా కొలికపూడి ఘన విజయం



ప్రజాశక్తి - ఎ.కొండూరు : తిరువూరు నియోజకవర్గ టిడిపి ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు మంగళవారం ఇబ్రహీంపట్నం నోవా కళాశాలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్‌పై 22వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ నుండి కూడా కొలికపూడికే ఆధిక్యత లభిస్తూ వచ్చింది. తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, తిరువూరు పట్టణంలో కొలికపూడికే మెజార్టీ ఓట్లు లభించాయి. ప్రజలు జగన్మోహన్ రెడ్డి అమలుపరుస్తున్న సంక్షేమాన్ని విస్మరించి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై రాష్ట్రంలో చంద్రబాబుకు, తిరువూరులో కొలికపూడికి పట్టం కట్టారు. 20 సంవత్సరాల తర్వాత తిరువూరు నియోజకవర్గ వైసిపి కోటను బద్దలు కొట్టి పసుపు జెండాను ఎగరవేశారు. 1999 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రతి ఎన్నికలలో టిడిపి ఓటమిపాలవ్వగా ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో 21 వేల 874 ఓట్ల ఆధిక్యతతో కొలికపూడి శ్రీనివాసరావు విజయం సాధించి రికార్డు సృష్టించారు. కుల మతాలకు రాజకీయ పార్టీలకతీతంగా ఓటర్లు కొలికపూడికి తమ మద్దతు తెలిపి ఎమ్మెల్యేగా పట్టం కట్టారు. కొలికపూడికి 1 లక్షా 719 లభించగా సమీప వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్‌కు 78 వేల 845 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లాంతాంతియ కుమారికి 1329, నోటా 1184, బీఎస్ పి అభ్యర్థి లక్కె పోగు వందన కుమార్ కు 624, స్వతంత్ర అభ్యర్థులు వాసం మెహర్ బాబాకు 199, భీమాల అనూషకు 114, కొలికపోగు వెంకట్రావుకు 90, కొర్లపాటి రవీంద్ర బాబుకు 85, కొర్లపాటి కష్ణయ్యకు, 47,భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి చిలపరుపు వెంకటేశ్వరరావుకు 99, జనవాహిని పార్టీ అభ్యర్థి బొల్లె పోగు నాగరాజుకు 45, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శీలం రాజుకు 40, ఓట్లు లభించాయి.

టోల్‌ప్లాజా వద్ద స్వాగతం

ప్రజాశక్తి వత్సవాయి : మంగళవారం కౌంటింగ్ ఫలితాల్లో జగ్గయ్యపేట నియోజకవర్గం కోట మీ అభ్యర్థిగా రాజగోపాల్ తాతయ్యకు 15,900 పైగా మెజార్టీ రావడంతో వైఎస్ఆర్సిపి అభ్యర్థి సామినేని ఉదయభానుపై గెలుపొందారు. దీంతో గ్రామాల నుండి కార్యకర్తలు టోల్ ప్లాజా వద్ద ఘన స్వాగతం పలకడం కోసం తరలి వెళ్లారు. తాతయ్యకు అడుగడుగునా నిరాజనాలు పలుకుతున్నారు. బొకేలు, పూలదండ్రులు, పట్టుకొని యువకులు, మహిళలు, కార్యకర్తలు, నాయకులు హైవేపై ఎదురుచూశారు, అడుగడుగునా నిరాజనాలు, కరచాలనం ఇస్తూ స్వాగతం పలికారు.

ఎంఎల్‌ఎ శ్రీరాంకు కార్యకర్తల అభినందనలు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఘన విజయం సాధించిన నియోజకవర్గ టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్‌కు మండల టిడిపి అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య అధ్వర్యంలో మంగళవారం రాత్రి 65వ నెంబర్ జాతీయ రహదారి తోటచర్ల, ముండ్లపాడు అడ్డరోడ్డు, కోణకంచి అడ్డరోడ్డు వద్ద ఘనంగా స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలు ఆయనకు పూలమాలలు వేస్తూ, బొకేలు అందిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. భారీ మెజారిటీతో తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు, టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు టివి ఛానెల్‌లో ఫలితాలు వీక్షించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగుతమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు.

ప్రతి రౌండ్‌లోనూ సౌమ్యకు మెజారిటీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నియోజకవర్గంలో ఎంఎల్‌ఎగా గెలిచిన తంగిరాల సౌమ్యకు ప్రతి రౌండ్‌లో భారీ మెజారిటీ లభించింది. నందిగామ నియోజకవర్గంలో ప్రతి గ్రామం, ప్రతి మండలంలో టిడిపికి మెజారిటీ లభించింది. నందిగామ పట్టణంలో టిడిపికి 8 వేలకు మెజారిటీ లభించింది. నందిగామ మండలంలో 2,636 మెజారిటీ, చందర్లపాడు మండలంలో 5027 మెజారిటీ, వీరులపాడు మండలంలో 2389 మెజారిటీ, కంచికచర్ల మండలంలో సుమారు 8 వేలకు పైగా మెజారిటీ లభించింది.

ఆనందోత్సాహాలు

ప్రజాశక్తి - కంచికచర్ల : నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థిని తంగిరాల సౌమ్య అనూహ్య విజయం సాధించటం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. అధికార పార్టీ నాయకుల అంచనాలను తలకిందులు చేస్తూ ఎవరూ ఊహించనంత అత్యధిక మెజార్టీ సౌమ్య సాధించటం ఆ వర్గాలను విస్మయానికి గురిచేసింది. చివరి వరకు వైయస్సార్సీపి అభ్యర్థి విజయం సాధిస్తాడని ఆశించిన అందరి అంచనాలను తలకిందులు చేస్తూ టిడిపి విజయం సాధించింది. నందిగామ అసెంబ్లీ నియోజకవర్గానికి గత నెల 13న జరిగిన జరిగిన ఎన్నికల్లో మొత్తం 1,79,952 ఓట్లు పోలవ్వగా టిడిపి కూటమి అభ్యర్థిని తంగిరాల సౌమ్యకు 1,01,042 లభించాయి. సమీప వైసీపీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావుకు 73,974 ఓట్లు మాత్రమే లభించాయి. దీంతో సౌమ్యకు 27068 ఓట్ల మెజార్టీ సాధించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. మంగళవారం జరిగిన కౌంటింగ్ లో మొత్తం 17 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరిగింది. ప్రతి రౌండ్ లోను కూటమి బలపరిచిన దేశం అభ్యర్థిని తంగిరాల సౌమ్య పూర్తి ఆధిక్యతను కనబరిచింది. మొదటి రౌండ్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని సౌమ్య 481 ఓట్ల మెజార్టీ సాధించింది, అదేవిధంగా రెండవ రౌండ్లో 646 ఓట్లు, మూడవ రౌండ్ లో 1755, నాలుగవ రౌండ్ లో 1930, ఐదవ రౌండ్ లో 1043, అరవ రౌండ్ లో 2066, ఏడవ రౌండ్ లో 3802, ఎనిమిదవ రౌండ్లో 3524, తొమ్మిదవ రౌండ్లో 665, పదవ రౌండ్ లో 558, 11వరౌండ్ లో 497, 12వ రౌండ్ లో 702, 13వ రౌండ్ లో 742, 14వ రౌండులో 2479, 15వ రౌండ్ లో 3730, 16వ రౌండ్ లో 2126, 17వ రౌండ్ లో 322 ఓట్ల మెజారిటీ లభించింది. ఊహించిన విధంగా భారీ మెజార్టీ రావడం వల్ల తెలుగుదేశం పార్టీ వర్గాల్లో ఆనందోత్సాహాలువెల్లివిరిశాయి. బాణసంచా కాలుస్తూ మిఠాయిలు పంచి ఒకరికొకరు తమ ఆనందాన్ని పంచుకున్నారు.




కంచికచర్లలో కేక్ కట్ చేస్తున్న టి డిపి నాయకులు

పోస్టల్ బ్యాలెట్‌లో టిడిపి హవా

ప్రజాశక్తి - మైలవరం : పోస్టల్ బ్యాలెట్‌లోను టిడిపి హవా కొనసాగింది. మైలవరం నియోజకవర్గంలో మొత్తం 2,555 ఓట్లు గాను కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్‌కు 1,463, వైసీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావుకు 902, ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి బొర్రాకిరణ్‌కు 36, నోటాకు 19 ఓట్లు పడ్డాయి. 112 ఓట్లు రిజెక్ట్ అయ్యాయి.

గ్రామాల వారీగా ఓట్ల వివరాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : తక్కెళ్ళపాడు గ్రామంలో పోలైన ఓట్లు మొత్తం 1414 కాగా వైసిపికి 86 ఓట్లు మెజార్టీ, రామచంద్రుని పేట గ్రామంలో పోలైన ఓట్లు 634 కాగా వైసిపికి వచ్చిన మెజారిటీ 33, రావిరాల గ్రామంలో పోలైన ఓట్లు 955 కాగా వైసిపికి వచ్చిన మెజార్టీ 13 టిడిపికి వచ్చిన మెజారిటీ ఓట్లు గరికపాడులో పోలైన ఓట్లు 230 కాగా టిడిపికి 66 ఓట్లు, గండ్రాయిలో పోలైన ఓట్లు 4,512 కాగా టిడిపికి 212, మల్కాపురం గ్రామంలో పోలైన ఓట్లు 2095 రాగా టిడిపికి 282 ఓట్లు, షేర్ మహమ్మ్డ పేట గ్రామంలో పోలైన ఓట్లు 4985 కాగా టిడిపికి 816, అనుమంచిపల్లి గ్రామంలో పోలైన ఓట్లు 2398 కాగా టిడిపికి 210, బలుసుపాడు గ్రామంలో పోలైన ఓట్లు 1685 కాగా టిడిపికి 113 ఓట్లు, అన్నవరం గ్రామంలో పోలైన ఓట్లు 1304 కాగా టిడిపికి 110 ఓట్లు, బూధవాడ గ్రామంలో పోలైన ఓట్లు 3082 కాగా టిడిపికి 262 ఓట్లు, రెడ్యానాయక్ తండా గ్రామంలో పోలైన ఓట్లు 639 కాగా టిడిపికి 57 ఓట్లు, జగ్గయ్యపేట పట్టణంలో పోలైన ఓట్లు 33980 కాగా టిడిపికి 9,080 ఓట్లు, తోర్రగుంటపాలెం గ్రామంలో పోలైన ఓట్లు 2185 కాగా టిడిపికి 307 ఓట్లు, తిరుమలగిరి గ్రామంలో పోలైన ఓట్లు 1091 కాగా టిడిపికి 71 ఓట్లు, చిలకల్లు గ్రామంలో పోలైన ఓట్లు 5985 కాగా టిడిపికి 171 ఓట్లు, ధర్మవరపాడు తండా గ్రామంలో పోలైన ఓట్లు 1556 కాగా టిడిపికి 278 ఓట్లు, జయంతిపురం గ్రామంలో పోలైన ఓట్లు 1631 కాగా టిడిపికి 313 ఓట్లు, ఏ అగ్రహారం గ్రామంలో పోలైన ఓట్లు 1773 కాగా టిడిపికి 291 ఓట్లు, ముక్త్యాల గ్రామంలో పోలైన ఓటు 1555 కాగా టిడిపికి 103 ఓట్లు, శ్రీనివాస కాలనీలో పోలైన ఓట్లు 303 కాగా టిడిపికి 104 ఓట్లు, వేదాద్రి గ్రామంలో పోలైన ఓట్లు 1464 కాగా టీడీపీకి వచ్చిన ఓట్లు 98 ఓట్లు, బండిపాలెం గ్రామంలో పోలైన ఓట్లు 2662 కాగా టిడిపికి 656 ఓట్లు, పోచంపల్లి గ్రామంలో పోలైన ఓట్లు 2609 కాగా టిడిపికి 333 ఓట్లు, గౌరవరం గ్రామంలో పోలైన ఓట్లు 34 35 కాగా టిడిపికి 15 ఓట్లు మెజార్టీ వచ్చాయి.



సంబరాల్లో ఎంఎల్ఎ శ్రీరాం, తదితరులు

టిడిపి కూటమి గెలుపుపై హర్షం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

మే 13 జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి భారీ ఆధిపత్యాన్ని కల్పిస్తూ ప్రజలు యిచ్చిన చారిత్రాత్మక తీర్పుపై ఎన్జీవో నేత ఎ.విద్యాసాగర్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. చారిత్రాత్మకమైన ఈ తీర్పులో ఉద్యోగులు ప్రముఖ పాత్ర పోషించారని పోస్టల్ బ్యాలెట్ల విషయంలో, కుటుంబ సభ్యుల విషయంలో చిత్తశుద్ధిని ప్రదర్శించి ఉద్యోగుల రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ఐదు లక్షల పైగా పోస్టల్ బ్యాలెట్‌ను ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఉద్యోగులు 80 శాతం పైగా ఓట్లు వేసి ప్రజా తీర్పుకి మార్గదర్శకులు అయ్యారన్నారు. ఉద్యోగులకు సంబంధించి అనేక సమస్యలతో సతమతమయ్యామని, నూతనంగా ఏర్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగులు పూర్తి సహకారం అందిస్తామన్నారు. సమస్యల పరిష్కారంలో, స్నేహపూరిత వాతావరణాన్ని నెలకొల్పే విషయంలో సానుకూలంగా ఉంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.

నందిగామలో టిడిపి సంబరాలు

ప్రజాశక్తి- నందిగామ :

నందిగామ ఎన్డీఏ అభ్యర్థి తంగిరాల సౌమ్య వైసీపీ మీద అత్యధిక ఓట్లు 27076 మెజారిటీ సాధించిన సందర్భంగా సోమవారం రాత్రి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ర్యాలీ నిర్వహించారు. నందిగామ నాలుగో వార్డ్‌లో కౌన్సిలర్ మారం అమరయ్య కేక్ కట్ చేసి సౌమ్య కు అభినందనలు తెలిపారు. ఇంత భారీ మెజారిటీ రావడం పట్ల టిడిపి శ్రేణులు మరియు ప్రజలు ఎంతో ఆనందానికి గురయ్యారు. కేక్ కటింగ్ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ మారం అమరయ్య, నాలుగో వార్డు కన్వీనర్ బూత్ సిహెచ్ మురళీకష్ణ, బూత్ కన్వీనర్ ఆంజనేయులు, చవట నాగేశ్వరరావు, మారం అమరయ్య, మారం మల్లయ్య, మహేష్ గుప్తా, బెల్లంకొండ కిరణ్, నాలుగవ వార్డు బూత్ ఏజెంట్లు తానూరి చందు గోనెల గోపి రాగవరపు ప్రసాద్ చిక్కుల గణేష్ తానూరి సాయి టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు నాల్గవ వార్డు ప్రజలు పాల్గొని కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు.



సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

బుద్ధప్రసాద్ విజయంతో సంబరాలు

ప్రజాశక్తి-చల్లపల్లి

అవనిగడ్డ నియోజక వర్గంలో ఎన్డీఏ కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించడంతో బుధవారం కార్యకర్తలు అభిమానులు నాయకులు విజయోత్సవ సంబరాలు చేశారు. మందు గుండు సామాన్లు పేలుస్తూ డబ్బులు తాళాలు మధ్య సంబర నిర్వహించారు. మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వెనిగండ్ల రాముకు స్వాగతం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడివాడ నియోజకవర్గం టిడిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన వెనిగండ్ల రాముకు మండలం ప్రజలు ఘన స్వాగతం పలికారు. మంగళవారం మచిలీపట్నంలో ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో పాల్గొని 53 వేల అత్యధిక ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన రాము మండలంలోని రెడ్డిపాలెం నుండి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. వడ్లమన్నాడు, వేమవరం, కవుతరం, గుడ్లవల్లేరు, అంగలూరు గ్రామాల్లో గ్రామ ప్రజలు, అభిమానులు పార్టీ శ్రేణులు పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికి రాము ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది పాల్గొన్నారు.



పెదపారుపూడిలో టిడిపి సంబరాలు

పెదపారుపూడిలో టిడిపి నాయకుల ఆనందోత్సాహాలు

ప్రజాశక్తి పెదపారుపూడి

పామర్రు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి వర్ల కుమార్ రాజా గెలుపుతో పెదపారుపూడి మండలంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వెంట్ర ప్రగడ ఎలమర్రు, పెదపారుపూడి, దోసపాడు,తదితర గ్రామాలలో టిడిపి నాయకులు కార్యకర్తలు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యుడు సూరపనేని వెంకట సత్యనారాయణ, మండల కార్యదర్శి మసి ముక్కు రాంబాబు, స్వరూపనేని రమణ బాబు, గొరిపర్తి రవికుమార్, పునుకొల్లు వెంకటరత్న ప్రసాద్ (పాపాయి), కూచిపూడి సుబ్బయ్య సజ్జ శివకుమార్ పాల్గొన్నారు.



గుడ్లవల్లేరులో వెనిగండ్ల రాము సంబరాలు

పామర్రును అభివృద్ధి పథంలో నడిపిస్తా

వర్ల కుమార్ రాజా

ప్రజాశక్తి - తోట్లవల్లూరు :

పామర్రు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థిగా నిలబడిన వర్ల కుమార్ రాజా అనే నా మీద నమ్మకం ఉంచి నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని కుమార్ రాజా అన్నారు. తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ దేశాలలో నిలబెట్టిన అన్న ఎన్టీఆర్ పుట్టిన నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా తెలుగుదేశం జెండా ఎగరవేసే అవకాశం కల్పించినందుకు ప్రజలందరికీ రుణపడి పామర్రు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. తన విజయానికి కృషిచేసిన ఓట్లు వేసి గెలిపించిన, ఓట్లు వేయని వారికి కూడా కతజ్ఞతలు తెలిపి పామర్రు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. పామర్రు నియోజకవర్గంలో 162689 ఓట్లు పోలయ్యాయి. కుమార్ రాజాకు 92853 ఓట్లు వచ్చాయి. ప్రత్యర్థి కైలే అనిల్ కుమార్‌కు 63,719 ఓట్లు వచ్చాయి. అందులో మెజారిటీ ప్రజలు తనకు ఓటు వేసే గెలిపించారని తెలిపారు. తన ప్రత్యర్థి మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌పై 29,134 ఓట్ల మెజారిటీతో తనను గెలిపించినందుకు పామర్రు అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి పామర్రు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో టిడిపి జనసేన కూటమి అభ్యర్థులు సంబరాల్లో మునిగితేలారు. స్వీట్లు పంచుకునే కేకులు కట్ చేసి బాణాసంచా మోగించి సంబరాలు జరుపుకున్నారు.



సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

అంబరాన్నంటిన తెలుగు తమ్ముళ్ల సంబరాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ 15,977 ఓట్లు భారీ మెజార్టీతో గెలవడంతో కౌంటింగ్ కేంద్రం నుండి గెలుపు ద్రోపత్రంతో జగ్గయ్యపేట విచ్చేస్తున్న శ్రీరాం రాజగోపాల్‌కు పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట ముళపాడు అడ్డరోడ్డు, మండలంలోని గౌరవరం, చిల్లకల్లు గ్రామాల్లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికారు. 65వ జాతీయ రహదారిపై టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా విచ్చేసి పూలమాలలతో రాజగోపాల్ ను సత్కరించి రాజగోపాల్ శుభాకాంక్షలు తెలిపి ఆయనకు విక్టరీ అభిమానం చేశారు. దారి పొడవునా పెళ్లి కార్యకర్తలు బైకులతో ర్యాలీ చేస్తూ టపాసులు పేలుస్తూ తమ అభిమతాన్ని చాటుకున్నారు. జగ్గయ్యపేట మండలంలోని అన్ని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచి సంబరాలు చేశారు.

రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో లోకేష్ విజయం

- వైసిపి అభ్యర్థి లావణ్యకు 76,297

ప్రజాశక్తి - మంగళగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి అభ్యర్థిగా 91 వేల 413 ఓట్లు మెజార్టీతో రాష్ట్రంలోనే అందరికంటే అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. మొత్తం 21 రౌండ్లు ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి ఈ భారీ మెజార్టీని సాధించారు. ప్రతి రౌండ్‌లోను అధికత్య కనబరిచి మంగళగిరి అసెంబ్లీ నియోజవర్గ చరిత్రలోనే రికార్డుగా మెజార్టీ నమోదు చేశారు. మొత్తంగా లోకేష్‌కు 1,67,710 ఓట్లు, వైసిపి అభ్యర్థి మురుగుడు లావణ్యకు 76,297 ఓట్లు వచ్చాయి. ఇండియా వేదిక తరపున సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసిన జొన్న శివశంకరరావుకు 2,629 ఓట్లు వచ్చాయి. రౌండ్ల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి.. మొదటి రౌండ్లో టిడిపికి 8115 ఓట్లు, వైపిపికి 3766 ఓట్లు, సిపిఎంకు 156 ఓట్లు వచ్చాయి. రెండవ రౌండ్లో టిడిపికి 7546, వైసిపికి 3484, సిపిఎంకు 167, మూడవ రౌండ్‌లో టిడిపి 7807, వైసిపి 3707, సిపిఎం 146, నాలుగో రౌండ్లో టిడిపి 7060, వైసిపి 4467, సిపిఎం 168, ఐదవ రౌండ్‌లో టిడిపి 6762, వైసిపి 4649, సిపిఎం 196, ఆరో రౌండులో టిడిపి 8298, వైసిపి 3899, సిపిఎం 132, ఏడవ రౌండ్లో టిడిపి 7880, వైసిపి 3888, సిపిఎం 111, ఎనిమిదవ రౌండ్లో టిడిపి 9120, వైసిపి 3091, సిపిఎం 126, తొమ్మిదవ రౌండ్లో టిడిపి 7593, వైసిపి 3125, సిపిఎం 99, పదవ రౌండ్లో టిడిపి 7006, వైసిపి 3251, సిపిఎం 207 ఓట్లు, 11వ రౌండ్‌లో టిడిపి 8169, వైసిపి 2785, సిపిఎం 110 ఓట్లు, 12వ రౌండ్‌లో టిడిపి 9264, వైసిపి 3417, సిపిఎం 133 ఓట్లు, 13వ రౌండ్‌లో టిడిపి 8984, వైసిపి 1790, సిపిఎం 70 ఓట్లు, 14వ రౌండ్‌లో టిడిపి 8145, వైసిపి 2372, సిపిఎం 86 ఓట్లు, 15వ రౌండ్‌లో టిడిపి 8352, వైసిపి 2343, సిపిఎం 132 ఓట్లు, 16వ రౌండ్లో టిడిపి 8592, వైసిపి 2428, సిపిఎం 147 ఓట్లు, 17వ రౌండ్‌లో టిడిపి 7934, వైసిపి 3956, సిపిఎం 103 ఓట్లు, 18 రౌండ్లో టిడిపి 5549, వైసిపి 5181, సిపిఎం 107 ఓట్లు, 19 రౌండ్లో టిడిపి 7231, వైసిపి 4345 ఓట్లు, 20 రౌండ్‌లో టిడిపి 6055, వైసిపి 4388 ఓట్లు, 21వ రౌండ్‌లో టిడిపి 7463, వైసిపి 3284 ఓట్లు లభించాయి.



వైసిపి కార్యాలయం వద్ద బందోబస్తు

టిడిపి కవ్వింపు చర్యలు

ప్రజాశక్తి - మైలవరం : టిడిపి విజయాన్ని పురస్కరించుకొని టిడిపి నాయకులు కవ్వింపు చర్యలకు దిగి వైసీపీ నాయకుల ఇళ్లపై రాళ్లతో దాడి చేయడంతో ఉద్రిక్తతకు దారితీసింది. ఈ సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలంలోని చిలుకూరువారి గూడెం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్ ముందుండటంతో తిరుగులేని మెజార్టీ స్థానాలు టిడిపి కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో గ్రామంలోని కొంతమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు రాళ్లు, బీరు సీసాలను గ్రామానికి చెందిన వైసిపి నాయకులు అప్పిడి సత్యనారాయణ రెడ్డి, చిలుకూరి రామిరెడ్డి ఇళ్లపై విసిరి, అసభ్య పదజాలంతో దూషించారు. దీంతో వైసిపి నాయకులు అక్కడికి చేరుకోవటంతో ఉద్రిక్తతకు దారి తీసింది. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని ఇరు వర్గాలను వెళ్లగొట్టారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గ్రామంలో బందోబస్తు నిర్వహించారు. మైలవరంలోని వైసిపి కార్యాలయం వద్ద పోలీసులు ముళ్లకంచెను ఏర్పాటు చేశారు.



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న తంగిరాల సౌమ్య

నందిగామ ఎంఎల్‌ఎగా తంగిరాల సౌమ్య ఎన్నిక

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ ఎంఎల్ఎ గా విజయం సాధించిన తంగిరాల సౌమ్య కు సోమవారం నందిగామ ఎన్నికల అధికారి రవీంద్రరావు ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు కౌట వీరబాబు, శ్రీనివాస్ చారి, ఏచూరి రాము, సునీత, ఉన్నం నరసింహారావు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ సుజనా చౌదరికి ధృవీకరణ పత్రం అందజేత

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుండి ఎన్‌డిఎ కూటమి తరపున బిజెపి తరపున పోటీచేసిన సత్యనారాయణ (సుజనా చౌదరి) భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి తన ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి షేక్ ఆసిఫ్‌పై 47,038 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం పశ్చిమ ఆర్ఒ కిరణ్మయి చేతుల మీదుగా గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు సుజనా చౌదరి కృతజ్ఞతలు తెలిపారు.



వెస్ట్ ఆర్వో కిరణ్మయి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న సుజనా చౌదరి

విజయం ఊహించిందే : ఎంఎల్ఎ శ్రీరాం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : **గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జగ్గయ్యపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని గత వైఎస్ఆర్ ప్రభుత్వం విస్మరించిన అభివృద్ధిని మన ప్రభుత్వం కొనసాగిస్తుందని కొత్తగా ఎన్నికైన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా శ్రీరామ్ రాజగోపాల్ గెలిచిన నేపథ్యంలో ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు.**

ముక్త్యాల ఎత్తిపోతల పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం రాగానే పూర్తి చేసి నియోజకవర్గంలోని 38,627 ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందిస్తామని, పోలంపల్లి వద్ద ఉన్న మునేరు డ్యామును వైసిపి కాంట్రాక్టర్ల స్వలాభం కోసం డిజైన్ లోపంతో రెండు పర్యాయాలు పూర్తిగా విస్మరించడం వలన నష్టపోయిన రైతాంగానికి సకాలంలో నిర్మాణాలను పూర్తిచేసి సాగునీరు అందిస్తామని, తక్కెళ్ళపాడు వద్ద పాలేరుపై నిర్మించిన లిఫ్ట్ స్కీమును వినియోగంలోనికి తేకుండా వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల 4,116 ఎకరాలకు సాగునీరు అందలేదన్నారు. దీంతో నష్టపోయిన బలుసుపాడు, అనుమంచిపల్లి, తక్కెళ్ళపాడు, రామచంద్రునిపేట, షేర్ మహమ్మద్ పేట గ్రామాలలోని రైతులకు సదరు స్కీము పూర్తిచేసి సాగునీరు అందిస్తామని, గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో శిథిలావస్థకు చేరిన కంచల వేదాద్రి ఎత్తిపోతల పథకాల మోటార్లను పునర్నిర్మించి రైతులకు సాగునీరు అందిస్తామని, మునేరు, పాలేరులపై చెక్ డాములను నిర్మాణం చేసి నీటి కొరత లేకుండా ప్రజలకు సాగునీరు తాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. గత టిడిపి ప్రభుత్వంలో జగ్గయ్యపేట పట్టణంలో బలుసుపాడు రోడ్డులో అన్ని వర్గాలకు చెందిన 3,424 మంది పేద ప్రజలకు 80శాతం టిడ్కో గృహ నిర్మాణ పనులను పూర్తి చేసినా గత ఎన్నికల హామీలుగా ఒక్క రూపాయికే టిడ్కో గృహాలు ఇస్తామని వాటిపై ఉన్న రుణాలను మాఫీ చేస్తామని నేటికీ కూడా వైసిపి ప్రభుత్వం లబ్ధిదారులకు ఇవ్వకుండా లబ్ధిదారుల పేరున బ్యాంకు రుణాలు తీసుకొని 20శాతం పనులు కూడా పూర్తి చేయకుండా లబ్ధిదారులను మోసం చేశారన్నారు. మన ప్రభుత్వం ఈ పనులను పూర్తి చేసి లబ్ధిదారులందరికీ గృహప్రవేశం చేయిస్తామన్నారు. జగ్గయ్యపేట పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన కృష్ణాజలాలను త్రాగునీరుగా ప్రతి ఇంటికి మంచినీటి కొళాయిలు అందించాలనే సంకల్పంతో తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో దాదాపు 80శాతం పనులను పూర్తి చేసినా గడిచిన 5 సంవత్సరాల కాలంలో 20శాతం పనులను కూడా వైఎస్ఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. దాతల సహకారంతో ఏర్పడిన ఎస్.జి.ఎస్ కాలేజీ 52 సంవత్సరాలుగా ఎయిడెడ్ గా కొనసాగుతుందన్నానరు. వైసీపీ ప్రభుత్వం రాగానే ప్రైవేట్ పరంగా చేయడంతో ఇంటర్, డిగ్రీ, పీజీ చదువుతున్న పేద విద్యార్థులపై ఫీజు భారం మోపారన్నారు. ఈ



ప్రభుత్వంలో విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గించి ప్రభుత్వ కళాశాలగా పునరుద్ధరిస్తానని, ప్రభుత్వ హాస్పటల్‌లో అత్యవసర వార్డును ఏర్పాటు చేయిస్తామని, మహిళలకు ప్రసూతి సేవలు, జాతీయ రహదారులపై ఈ ప్రాంతంలో జరుగు ప్రమాదాలకు సత్వర చికిత్స అందించేందుకు ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేస్తానని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని,

ఈ ప్రాంతంలో డిగ్రీలు పూర్తి చేసిన యువత వారి నైపుణ్యతని మెరుగుపరిచేందుకు స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి వారికి తగిన శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. కార్మికులు ఆర్థికంగా నష్టపోయిన వారి సంక్షేమ బోర్డు ద్వారా వారి అన్ని హక్కులను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో పెళ్లి అయిన ప్రతి పేద జంటకు (రెండు సెంట్లు) ఇళ్ల స్థలము కేటాయించి వారికి ఇల్లు నిర్మిస్తామని చెప్పారు. చంద్రన్న బీమా కింద ప్రమాదం జరిగిన వ్యక్తులకు సత్వరమే 5 లక్షల ప్రమాద బీమా ద్వారా బాధిత కుటుంబానికి ఇస్తామన్నారు. ముస్లింలకు షాదీ ముబారక్ రంజాన్ తోఫా, ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనం ఇవ్వనున్నట్లు, షాదీఖానా, ఈద్గా నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా నిధులు మంజూరు చేసి వారి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

తూర్పులో గద్దె హ్యాట్రిక్

రికార్డు స్థాయి మెజారిటీ నియోజకవర్గంలో సంబరాలు షురూ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులుగా టిడిపి నుండి పోటీ చేసిన గద్దె రామమోహన్‌రావు ఘన విజయం సాధించారు. వరుసగా మూడవ సారి విజయంసాధించి 'హ్యాట్రిక్' ఫలితాలను నమోదుచేశారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి 2014, 2019 ఇపుడు 2024లో కూడా వరుసగా మూడోసారి విజయం సాధించారు. మూడుసార్లు పోటీ చేసి విజయం సాధించినా ఈసారి సాధించిన మెజారిటీ 49,640 అత్యధిక మెజారిటీ సాధించారు. గద్దె రామమోహన్‌కు మొత్తం 1,18,841 ఓట్లు సాధించగా, వైసిపి నుండి పోటీ చేసిన దేవినేని అవినాష్‌కు 69201 ఓట్లు వచ్చాయి. టిడిపి నుండి పోటీ చేసిన రామమోహన్ 49,640 ఓట్ల మెజారిటీ సాధించారు. కాంగ్రెస్ నుండి పోటీ చేసిన పి.నాంచారయ్య 2210 ఓట్లు సాధించారు. ఎన్నికల లెక్కింపునకు సంబంధించి విజయవాడ తూర్పు నియోజకవర్గంలో మొత్తం 1,93,031 ఓట్లు నమోదవ్వగా 14 టేబుల్స్‌పై 22 రౌండ్లుగా లెక్కించారు. ప్రతి రౌండ్‌లోనూ గద్దె రామమోహన్ తన ఆధిక్యతను కొనసాగించారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇరు పార్టీలు తీసుకున్నాయి. వైసిపితో పాటు టిడిపి కూడా ప్రధానంగా కేంద్రీకరించడంతో పాటు టిడిపి అభ్యర్థి గద్దె రామమోహన్ ఇప్పటికే రెండు సార్లు శాసన సభ్యునిగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో పాటు నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లోని స్థానికులతో మంచి సంబంధాలు ఉన్నాయి. వివాదరహితుడుగా పేరుండటంతో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలు వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఇలా ప్రతి ఒక్కరికీ సహాయ కార్యక్రమాలను నిర్వహించడం వల్లనే గెలుపు సాధ్యమైందని పలువురు పార్టీ నాయకులు అంటున్నారు.

ప్రజలదే గెలుపు... గద్దె

తాను వరుసగా మూడు సార్లు విజయం సాధించానంటే ప్రజలే కారణమని వారికి సంబంధించి ఎటువంటి సమస్య వచ్చినా వారి వెంట ఉండటంతో పాటు ఆయా అభివృద్ధి కార్యక్రమాలు విజయానికి దోహదపడ్డాయని తెలిపారు. ప్రదానంగా నియోజకవర్గంలో రిటైనింగ్ వాల్‌తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి ప్రతి ఒక్కరికీ తగిన విధంగా సహకారం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే సదుపాయాలు ప్రజలకు అందించడంతో పాటు సొంతంగా ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. రానున్న కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



సంబరాలు....

టిడిపి నుండి పోటీ చేసిన గద్దె రామమోహన్ వరుసగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించడంతో తూర్పు నియోజకవర్గ కార్యాలయం వద్ద మంగళవారం సాయంత్రం పెద్ద ఎత్తున టపాసులు కాల్చి, స్వీట్లు పంచుతూ సంబరాలు జరిగాయి. పార్టీ కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని గద్దె రామమోహన్‌కు అభినందనలు తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లోనూ ఆయా డివిజన్ టిడిపి నాయకులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టపాసులు కాలుస్తూ, స్వీట్లు పంచుతూ సంబరాలు నిర్వహించారు.

దుర్గగుడికి బస్సు బహూకరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : యాత్రికుల సౌకర్యార్థం దుర్గగుడికి ఎస్‌బిఐ బ్యాంక్ వారు నూతన బస్సును బహూకరించారు. రూ.28 లక్షల విలువ గల 32 సీట్ల నూతన బస్సును యాత్రికుల సౌకర్యార్థం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి ఎస్‌బిఐ కానుకగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ కె.వి.ఎస్. కోటేశ్వరరావు, డిఇఇ కోటేశ్వరరావు, ఇంజినీరింగ్ అధికారులు, ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ ఓం నారాయణ శర్మ, డిప్యూటీ జనరల్ మేనేజర్ మనీష్ కుమార్ సింగ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ గులాటి, రీజినల్ మేనేజర్లు, విజయవాడ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ, ఎస్‌బిఐ అధికారులు నూతన బస్సుకు ఆలయ అర్చక సిబ్బందిచే శాస్త్రోక్తంగా పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా



బస్సు తాళం అందజేస్తున్న ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులు

దేవస్థానం అధికారులు మాట్లాడుతూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికుల సౌకర్యం ఎస్‌బిఐ బ్యాంకు కార్పొరేటు సామాజిక బాధ్యతగా బస్సును అందించడం ఆనందించదగ్గ విషయమని, ఇందుకు బ్యాంకు యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు దేవస్థానం వారు పేర్కొన్నారు.

దేవస్థానంలో ఎంఎల్ఎకు స్వాగతం

ప్రజాశక్తి - కంచికచర్ల : జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా విజయం సాధించిన శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)కి కంచికచర్ల మండలం పరిటాల శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఎన్నికలలో విజయం సాధించి కౌంటింగ్ కేంద్రం నుంచి జగ్గయ్యపేట వెళ్తున్న శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకు టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీరామ్ తాతయ్య అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాతయ్యకు వేద పండితుల ఆశీర్వచనం చేసి ప్రసాదాలు అందచేశారు. ఆయన వెంట తాతయ్య సోదరులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.